ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాద్ శుక్రవారం 28-11-86 సంపుటం : 73 సంచిక : 233 పుటలు : 8 వెల : 80 పైసలు

భారత్‌లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం: గోర్బచెవ్ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 27 :

భారత్‌లో ఒక సమగ్రమైన అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఈ కేంద్రంలో తృతీయ ప్రపంచదేశాల వ్యోమగాములకు శిక్షణ పద్ధతులు, అంతరిక్షనౌకల ప్రయోగానికి తగు పద్ధతులూ కల్పించవలసిన సోవియట్ నేత శ్రీ గోర్బచెవ్ ప్రతిపాదించారు.

పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ గోర్బచెవ్ భారత్ ఇలాంటికేంద్రం ఏర్పాటుకు సంసిద్ధత తెలియచేస్తే తాము సంతోషించగలమని అన్నారు. అంతరిక్ష విజ్ఞానంలో యుందంగ సేవిన ప్రముఖ దేశాలు ఈ కేంద్రానికి సహకారాన్ని, సహాయాన్ని అందచేయగలవన్నారు.

అఫెరిక్షన్‌లు ప్రారంభించినయుద్ధ యుద్ధం సన్నాహాలకు ప్రతిగా తాము యిచ్చిన "శాంతినక్షత్రాలు" కార్యక్రమానికి ప్రచారంలో భాగంగా శ్రీ గోర్బచెవ్ ఈ ప్రతిపాదన చేశారు.

శ్రీగోర్బచెవ్ తమ ప్రసంగంలో దాల భాగాన్ని శాంతికీ, నిరాయుధీకరణకు వినియోగించారు. బహుళరాజ్య సమితి అధికారాన్ని పెంచాలనీ, నైతికంగా, రాజకీయంగా, చట్టపరంగా దానిని బలీయం చేయాలనీ ఆయన అన్నారు.

యుద్ధ ప్రమాదాన్ని తగ్గించటానికి సమితితో ఒక బహుళదేశ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సమితిప్రదానకార్యదర్శి చేసిన ప్రతిపాదనను శ్రీ గోర్బచెవ్ బలపరచారు. సమితిలక్ష్యాలు యిబ్బందులను అధిగమించటానికి రోదసిగల మన్నారు.

అంతరిక్షాన్ని శాంతియుత ప్రయోజనాలకే వినియోగించాలని అంటూ శ్రీ గోర్బచెవ్ హిందూ మహాసముద్రంలో నౌకాదళాల కార్యకలాపాలను తగినంతగా తగ్గించటానికి అమెరికాతోను, ఈ ప్రాంతంలో శాశ్వతంగా నౌకాదళాలుంచిన యితర తీరస్థ దేశాలతోను సంప్రతింపులు జరపటానికి తమ సంసిద్ధతను ప్రకటించారు.

ఆసియాలోనూ ఆసియానుకొనివున్న సముద్ర ప్రాంతంలోనూ నౌకా, విమాన, పదాతిదళాల కదలికలను గురించి ఆయా దేశాలు యితర దేశాలకు తెలియచేయటం ద్వారా భద్రతా విశ్వాసాన్ని పెంపొందించుకొనవచ్చని, సముద్ర చట్టాలు తప్పనిసరిగా అమలు జరిగేట్లు చూడటానికి వివిధ దేశాల మధ్య చర్చలు జరుగాలని ఆయన కోరారు.

మైత్రీ సహకార ఒప్పందం ప్రాతిపదికపై పెంపొందిన భారత్-రష్యా సంబంధాలు కాల పరీక్షకు నిలిచాయని శ్రీగోర్బచెవ్ అన్నారు. క్షణభంగురమయిన లోకంలో ఒప్పందాలు ఎప్పుడు ఎలా అమలు జరుగుతాయో అని సందేహపడే కాగితపులు అలాంటి క్లిష్టసమయాలలో ఉభయ దేశాలూ ఒప్పందానికి కట్టుబడి తదనుగుణంగా వ్యవహరించాయని ఆయన అన్నారు.

అంతర్జాతీయ భద్రతకు ఒక సమగ్ర వ్యవస్థ అవసరమని పిలుపు ఇస్తూ తాము, శ్రీరాజీవ్‌గాంధీ సంతకం చేసిన 10 అంశాల ప్రణాళిక ప్రకటనకు ప్రస్తావించి శ్రీ గోర్బచెవ్ అన్నారు. భారత్ - రష్యా సంబంధాలు కాలపరీక్షకు నిలిచి భద్రత, స్థిరత్వం భారత్ - రష్యా రెండిటికీ ముఖ్యమని అన్నారు.

శ్రీ రాజీవ్‌గాంధీ ప్రపంచస్థాయి కాంతిలో అడుగుపెట్టి, ఆధునిక ఆర్థిక వ్యవస్థను పెంపొందించుకోవటంలో దేశప్రజలు పోటీపడి తెలివికి తాము ఎంతో విలువనిస్తున్నామని అన్నారు.

పరస్పరవిశ్వాసానికి నిదర్శనమే భారత్-సోవియట్ స్నేహ సహకార ఒప్పందం అన్నారు.

ఉప రాష్ట్రపతి శ్రీ వెంకటరామన్ తమ రాష్ట్రపతులో 75 కోట్ల భారతీయులకు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ సభ్యులు హార్దిక స్వాగతం పలుకుతున్నారన్నారు.

సభాపతి బలరామ్ జాఖర్ స్వాగత సమర్పణ చేశారు.

గోర్బచెవ్ హామీ

భారత దేశానికి వాస్తవంగా ప్రయోజనం చేకూర్చే వ్యవహారాలకు విహితం కలిగించే ఏ ఒక్క చర్యనుకూడా తమ విదేశాంగ విధానంలో పొందుపరచబోమని సోవియట్ నాయకుడు శ్రీ మిఖైల్ గోర్బచెవ్ హామీ ఇచ్చారు. భారత్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలు, కుతంత్రాలను ఆయన నిర్ద్వంద్వంగా ఖండించారు.

భారత - సోవియట్ సాంస్కృతిక సంఘం సభ్యులు, ఇతర సోవియట్ మిత్రులు సమక్షంలో ప్రసంగిస్తూ, భారత ఐక్యత, సమగ్రతలను దెబ్బతీసే ప్రయత్నాలను కూడా సోవియట్ గట్టిగా ఖండిస్తుందని ఆయన తెలియచేశారు.

ప్రపంచానికి ముఖ్యంగా ఆసియా నాగరికత అభివృద్ధికి భారతదేశం అహోరాత్రంగా పాటుపడిందనీ, దీనిని ఎవ్వరూ తుడిచిపెట్టలేరని సోవియట్ గాడంగా విశ్వసిస్తున్నదని శ్రీ గోర్బచెవ్ హర్షధ్వానాల మధ్య ఉద్ఘాటించారు.

..దశాబ్దాలుగా మనం సాధించిన ప్రగతికి కొత్తరూపం ఇచ్చే బాధ్యతను నేను, రాజీవ్‌గాంధీ స్వీకరించాం.. అని ఆయన చెప్పారు.

పరిమిత కార్యకలాపాలు

శాంతిప్రణాళికలోభాగంగా, హిందూ పసిఫిక్ మహాసముద్రాల్లో నౌకాదళాలకు సంబంధించిన కార్యకలాపాలను పరి

(మిగతా 7 వ పేజీలో)

యుద్ధం లేని ప్రపంచం-గోర్బచెవ్, రాజీవ్ పిలుపు

న్యూఢిల్లీ, నవంబరు 27 :

అణ్వస్త్రాలు ప్రయోగాన్ని లేదా ప్రయోగిస్తామనే బెదిరింపులను నిషేధించే అంతర్జాతీయ నూతన శాసనాన్ని రూపొందించాలని, విద్వేష ప్రపంచం మన లక్ష్యం కావాలని శ్రీ రాజీవ్ గాంధీ, సోవియట్ నాయకుడు శ్రీ గోర్బచెవ్ పిలుపునిచ్చారు.

అణ్వస్త్రాలను తుడిచి పెట్టేలోగా యిలాంటి సంప్రదాయం పాటిస్తే అది పూర్తి అణ్వస్త్ర విసర్జనకు సమగ్రమయిన చర్య అవుతుందని వారొక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రపతి భవన్‌లో పుతయులు సంతకాలు చేసిన ఒక పత్రంలో ఈ పిలుపునిచ్చారు. ఢిల్లీ ప్రకటన గా దీనిని పేర్కొంటూ యిద్దరూ అణ్వస్త్ర యుద్ధ భయంతోను, విస్ఫోటనాలు నిరంతరం బెదిరింపుగా వుండేబదులు మానవాళికి మరింత మెరుగయిన భవితవ్యం యివ్వాలని కోరారు.

మరో మూడు పత్రాలపై పుతయు దేశాలమంత్రులు సంతకాలు చేశారు. ఒకనాటి భారత్‌కు రు. 2800 కోట్లు ఋణం రష్యా యిస్తున్నట్టిది. అశోక హోటల్‌లో ఎంతో చేరువగా యీ కార్యక్రమం జరిగింది.

ప్రకటనపై సంతకం చేశాక ఉభయ నాయకులు లేచి నుంచుని పత్రం పరస్పరం మార్పిడి చేసుకున్నారు. చిరునవ్వుతో కరచాలనం గావించారు. భారత, రష్యాల మంత్రులు యితర ప్రముఖులు తమ హర్షం వెలిబుచ్చారు. ఛాయా గ్రాహకులు వరుసగా వేక్కు ఛాయా చిత్రాలు తీశారు.

ఈ శతాబ్దం ముగిసేలోగా అణ్వస్త్రాలను పూర్తిగా నిర్మూలించాలి. రెండు మిత్రదేశాలకు చెందిన ఒక బిలియన్ పౌరులకు జనాతరవుప మేమహామరణాయుధాలకు తావులేని ప్రపంచం వర్ధిల్లేట్లుగా తగుచర్యలు గైకొనాలని, యుద్ధమే లేని ప్రపంచం వుండేట్లు మారాలని అన్ని దేశాల ప్రజలను నాయకులను కోరు

(మిగతా 2 వ పేజీలో)

ఢిల్లీ ప్రకటనపై సంతకాలు చేస్తున్న శ్రీ గోర్బచెవ్, శ్రీ రాజీవ్ గాంధీ

నాసా కింద కాశీ విశ్వనాథం స్వామినాథం అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్ నవంబర్ 27:

సమ్మె చేస్తున్న ఉద్యోగ సంఘం నాయకులు అరుగురిని పోలీసులు గురువారం జాతీయభద్రతా చట్టం క్రింద అరెస్టు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఎస్జీవోల సంఘ అధ్యక్షుడు శ్రీ జి.ఎం. కాశీవిశ్వనాథం, తెలంగాణా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. స్వామినాథం లతోపాటు ఉద్యోగుల, కార్మికుల పోరాట సమితి జంటనగరాల కన్వీనర్ శ్రీ కె.వి.కె. రాజ్ బ్రహ్మణ్యం, సమితి సభ్యులు పద్మశ్రీయు, ఆంజనేయులు. వి. భద్రయ్య, మహమ్మద్ గౌసుద్దీన్‌లను జాతీయభద్రతా చట్టం క్రింద అరెస్టు చేశారు.

తెలంగాణా ఎస్జీవోల సంఘరాష్ట్ర కార్యదర్శి శ్రీ విశ్వేశ్వరరావు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ ఐ. ఆంజనేయులును నగర పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

శ్రీ కాశీ విశ్వనాథంను గురువారం తెల్లవారుజామున 3 గంటలకు మలక్‌పేటలోని ఆయన నివాసంలో పోలీసులు "నాసా" క్రింద అరెస్టు చేశారు. పోరాట సమితి సభ్యుడైన శ్రీ కాశీ విశ్వనాథంను ప్రభుత్వం ఉద్యోగం నుండి బర్తరఫ్ చేసిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ స్వామినాథం, తాను గద్వాల నుండి కాడలో పస్తుండగా శివరాంపల్లి వద్ద కాచిగూడా పోలీసులు శ్రీ స్వామినాథంను "నాసా" క్రింద అరెస్టు చేసినట్లు తెలంగాణా ఎస్.జి.ఓ.ల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణారెడ్డి తెలియచేశారు.

ఈ అరెస్టులు నిరసనగా శుక్రవారం తెలంగాణా రెండ్రోజుల జిల్లాలలో బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు ఆయన

(మిగతా 7 వ పేజీలో)



నాలుగు ప్రతిపక్షాల నిశిత ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 27:

ప్రజాస్వామ్య శక్తులన్నీ తిరస్కరించిన జాతీయభద్రతా చట్టం క్రింద సమ్మె చేస్తున్న ఎస్.జి.ఓ.ల నాయకులను ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని నాలుగు ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండించాయి. అరెస్టు చేసిన నాయకులను వెంటనే బేషరతుగా విడుదలచేసి వారి సమస్యలపై ప్రభుత్వం సంప్రదింపులు ప్రారంభించకపోతే శనివారం తిరిగి ఈ నాలుగు ప్రతిపక్షాలు సమావేశమై సంయుక్త కార్యాచరణ పథకాన్ని నిర్ణయిస్తామని ఆ పార్టీలు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి.

శ్రీయుతులు కె. ఎల్. మహేంద్ర (సి.పి.ఐ.), ఎన్. ప్రభాకర్‌రావు (సి.పి.ఎం.), వి. రాజారావు (సి.పి.ఐ.), ఎన్. మాధవరావు (జనతా) గురువారం మర్డుం భవన్‌లో సమావేశమై సమ్మె పరిస్థితిని, నిన్న ముఖ్యమంత్రిని కలిసిన తర్వాత నిబ్బంది నాయకుల అరెస్టులను గూర్చి చర్చించారు.

ప్రభుత్వం ఇలాంటి అణచివేత చర్యలను పాల్పడితే సమస్య పరిష్కారం కాదని ఆ తర్వాత పత్రికల వారితో అన్నారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేసి సంప్రదింపులకు మార్గాన్ని సుగమం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ అరెస్టులను వారు దుష్టచర్యగా పేర్కొన్నారు.

సమ్మెను అణచివేసేందుకు ప్రభుత్వం కొందరు ఉద్యోగులను బర్తరఫ్ చేసి, తాత్కాలిక ఉద్యోగులను తొలగించి, ఎస్మా చట్టంక్రింద అన్ని సర్వీసులను అత్యవసర సర్వీసులుగా ప్రకటించడం శోచనీయమన్నారు. సమ్మె చేస్తున్న ఉద్యోగులను, ప్రభుత్వాన్ని ఒకచోట చర్చలకు కలిపి, సమస్యను సమరస పూర్వకంగా పరిష్కరించ చేయాలన్నదే తమ ధ్యేయమనీ, ఇలాంటి సందర్భంలో ప్రభుత్వం నిబ్బంది నాయకులను అరెస్టు చేయడం తమకు బాధ కలిగించిందని వారు పేర్కొన్నారు.

..చర్చలుజరపడానికి ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తలుపులు తెరిచే ఉన్నాయి. అయితే ఎస్.జి.ఓ.ల ద్వారాలకు మాత్రం ప్రభుత్వం తాళాలు వేస్తోంది.. అని శ్రీరామారావు అంటూ తమకోర్కెల గూర్చి చర్చలలో పాల్గొనేందుకు ఎస్. జి. ఓ.ల ద్వారాలకు వేసిన తాళాలు తీయవలసిందని ప్రభుత్వానికి సలహా ఇచ్చారు.

సంపార్టీలనాయకులు తిరిగి శనివారం జనతాపార్టీ కార్యాలయంలో సమావేశమవుతారు.



చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ

1987 మార్చి 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు కొలోజిన్(Cologne)(FRG) నందు జరుగు అంతర్జాతీయ పరికరాల ప్రదర్శనలో పాల్గొనవలసిందిగా చిన్నతరహా పారిశ్రామికులను

ఆహ్వానిస్తున్నది

Tools

Wire strippers, Wire stripping tools, Axes and hatchets, Marking tools, Car tools, Special Tape measures, Band saw blades for metal, Chisels Carving instruments, Drill chucks, Twist drills for wood, Twist drills, Hammer drills and electric hammers, Electric power screwdrivers, Uprights, Breast Drills and ratchet drills engraving tools, Diamond tools, Wire brushes and industrial brushes, Torque keys, Dowels, Electrician's tools Files and raspe, cutters, cutter heads for wood plastic and similar materials, cutters, cutter heads for metal, Gardening, agricultural and forestry tools and equipment, hammers, hand planners, Hand saws and Saw blades for metal, Carbide and Carbide-tipped tools, burring tools Do-it-yourself tools, planes and cutting knives, Insulated tools [for electrical work up to 100 volts, Plumbers' and fitters' tools, circular saw blades, Circular saw blades for metal, radial circular saws Fret saw blades for all materials, Painters and decorators tools Machine knives, Bricklayers' tools, Chisels, punch drifts, Measuring tools and instruments Nailing and stapling tools and appliances, oiling and lubricating appliances, Pints brushes, ceiling brushes, painting rollers, Slab and tile sawa, pipe wrenches, Hoses, industrial hoses, Cutting tools, screwdrivers, Spensers, including insert tools; box spanners, vices and similar clamping tools, Joiners and carpenter's tools, spades, Special tools for certain trades, Punches, Durt and protective masks, Protective goggles, work cloth, Socket wrenches and insets, saw blades, Cutting Tools and appliances, pliers, for water pumps, Spirit levels, Tools and attachements for hot and cold forming, Tool bags, tool boxes, Tool kits for domestic use add home craftsment, Sets of tools for workshops, Pliers.

Hardware Wire Goods.

Picture, Wall and masonry hooks, steel nails, Wire nettings, cloth and sleves, Wall plugs, clasps, tapered screws, Safety hooks; shackles, Small hardware articles, Rivets of all kinds, Pipe and hose clips Treated screws and bolts, 'Special screws and Bolts, nuts and washers of all kinds, Turbuckles, Special pins and nails, screws, Barbed wire.

Window Fittings

Tilt and pivot fittings, lifting tilt and pivot fittings, Window hinges, Window sealing materials, Window handles, Window shutter and roller blind fittings.

Safeguarding Systems

Alarm systems, Burglar alarm systems, Electronic safety systems, Mechanical safety systems.

Furniture and small Fittings Decorative Metalwares

Furniture handles and knobs, Furniture fastenings, Furniture locks and keys Special furniture fittings, magnetic closures, Decorative fittings and other small fittings, Cylinder locks, Window lathes and window stops, Vertical liftiting window and sliding window fittings.

Door Locks Door Fittings Keys

Door handles sets, Ventilation fittings, Locks, safety locks of all kinds, keys, special locks, Door Hinges Door holders, door checks and other special fittings, Door closures, Auxillary, safety locks.

Renovation and Refurnishing Supplies

Paint removers, Bathroom and WC fittings, Do-it-yourself articles for stoving, enamelling, casting, embossing, weaving, plaiting and knotting, Kits, Paints surface finishes, dispersion paints, Protective wood scumbles, wood stains, Protective coatings for woods Adhesives and flues, Adhesive tapes, Plastic sheets; Lamps and lighting units, Mouldings, profiles, rounds bars (Wood, Plastic Metal), Paghoards, Plastes, Synthetic or mineral resin plasters, Renovation materials, Mirror tiles, Wallpaper, Wallpaper plasters, strippers, cleaners Decorative moulding, facing boards, Heat, cold, moisture and sound insulating materials, Fillers and primers.

Building Materials

Protective costing materials, Sealing compounds, wall materials, Materials for interior work, Tiles, pottery, Insulating and mineral products, Joint-sealing compounds, Joint-filling compounds, Protective coating materials.

Building Elements Building Acceseries and Outdoor Facilities

Fittings, Venetain blinds, jalousies, louvres, Pressed and punched parts, cast parts, Tubes and pipes, fittings etc.

Motor-Car Accessories Two-Wheeler Accesories

Automotive accessories.

Shop and Store Equipment Window Dressing Requirements

Labeles, tie-on lables, signs, badges, marks, Window-dressing requirements.

Publications

Trade and instruction books, Trade journals.

పై వస్తువులపై పారిశ్రామికులు తమ తమ రాష్ట్రాలలోని అసిస్టెంట్ డైరెక్టర్, SISI వారిని బొంబాయి నుండి ఉచిత రవాణాతో ధరలేయ ప్రత్యంతో ధరను తెలుపుతూ దానితో పాటు నమూనాలు, వస్తువుల పట్టీలను యీ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి 10 రోజులలోగా పంపవలెను. ఎంపికైన యూనిట్లు ప్రదర్శించడానికి సరుకును సౌకర్యాన పరిస్థితులకు తగినట్లు బంగిలు కొట్టి, డైరెక్టర్, SISI నరీమన్ భవన్ లంబోర్డ్, బొంబాయి-72 వారికి 15.12.86 నాటికి చేరేటట్లు పంపాలి.

davp 563 (319)86

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29. Hyderabad Acting Editor : C. V. Rajagopal Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 236992 Editorial : 235867

సహకార సంఘాల ఎన్నికలకోసం ఉద్యమం

పరకాల, నవంబరు 27 : సహకార సంఘాలకు ఎన్నికలు జరిపించాలని ఉద్యమాన్ని నిర్వహించాలని సహకార సంఘాల ఉద్యోగుల సంఘం ఒక తీర్మానంద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. సహకార సంఘాల సమస్యలు అధ్యయనం చేసి, దీర్ఘకాలిక పరిష్కారం చూడాలని ఆ సంఘం కోరింది. ఈ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఇ.వి. రామిరెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా నలుమూలల నుంచి 600 ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దేవసం పద్ధతి సహకార సంఘాలు నడుపుతున్నారని శ్రీ కుందూరు వెంకటరెడ్డి ప్లానరోయిన్యాసంలో ఆరోపించారు. ఈ సంఘాన్ని అంశాలు రూపొందించే హక్కు ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం సహకారసంఘం ఎన్నికలు జరిపించకపోవడం కోర్టులో కేసు నడుస్తున్నదన్నారు. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని యిందుకు ప్రజాశక్తి ఉద్యమం నడపవలసి ఉన్నదని ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమం చేపట్టవలసి వస్తుందని ప్రజాస్వామ్యవాదులు అన్నారు.

సహకార సంఘాలను ప్రజాప్రయోజనాలకు వాడుకుంటున్న దుష్ట సంప్రదాయాలు నిర్మూలించాలి. ప్రభుత్వ నిరంకుశ ధోరణి ఎన్నికల్లో శ్రీ ఎం. నరసింహారెడ్డి నిలబడగా వి. సుందరం వారు, ఉద్యమాల ద్వారా పెత్తందారీ వ్యవస్థ ప్రభుత్వాన్ని దారికి తేవాలని శ్రీ పూర్వజ్ఞ జగన్నాథం పిలుపు యిచ్చారు. కోర్టులో కేసు నడుస్తుండగా ఎన్నికలు జరిపించమనే అధికారం కల్పించాలని శ్రీ వి. వెంకటేశ్వరరావు సూచించారు. పార్టీజనిత ప్రయోజనాల పరిపూర్తికి ఏర్పడిన సహకార సంఘాలను ఎన్నికలు జరిపించకపోవడం న్యాయసమ్మతం కాదని శ్రీ లాయిరెడ్డి అన్నారు. శ్రీ ఎం. కోదండరామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. (కం)

హమాలీలకు ఇళ్ల స్థలాలకై విజ్ఞప్తి

ఆలూరు, నవంబరు 27 : కర్నూలు జిల్లాలోని సుమారు 12 వేల మంది హమాలీలకు నివేశన స్థలం మంజూరు చేయాలని టి.ఎన్.టి.యు.సి. జిల్లా కార్యదర్శి శ్రీ పంజప్ప ఇక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు. హమాలీలు దుర్భర స్థితిలో కాలం గడుపుతున్నారని సరైన సౌకర్యాలు లేక వారు అనేక ఆర్థిక యిబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. పత్తికొండ ఆలూరు ప్రాంతంలోని హమాలీలకు యిండ్ల స్థలాలు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమయిందని ప్రస్తుతం వారు ఒక భూస్వామికి చెందిన స్థలంపై గుడిసెలు వేసుకొని ఉండడం వల్ల తరచు గుడిసెలు తొలగిస్తామంటు పట్టాదారులు హమాలీ కుటుంబీకులను బెదరిస్తున్నారని ఆయన అన్నారు. హమాలీ కార్మికుల స్థితిగతుల మెరుగు పరచేందుకు టి.ఎన్.టి.యు.సి. విధానం విప్లవాత్మకమైన మార్పులు తెస్తుందని దీనికి తెలుగునాడు కార్మిక సంఘాలు సంపూర్ణంగా కావాలని ఆయన కోరారు. రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు కనీస దినకూలీగా గుర్తించిందని యిందువల్ల సుమారు రాష్ట్రంలోని 12 లక్షల వ్యవసాయ కార్మికులకు లాభం చేకూరగలదని ఆయన చెప్పారు. టి.ఎన్.టి.యు.సి. నిర్విరామంగా పనిచేస్తుందని మండల వారీగా సంఘాలు నెలకొల్పుతామని అవసరమైతే గ్రామస్థాయిలో కూడ కమిటీ విభాగాలు తెరుస్తామని జిల్లాలో యిప్పటికే వరకు అన్ని మండలాల్లో కమిటీలను ఏర్పాటు చేసేందుకు మండల వారీగా నాయకులను ఎంపిక చేస్తున్నామని ఆయన చెప్పారు. యిదిలా వుండగా ఆలూరు పత్తికొండకోడుమూరు దోన్ తాలూకాల్లో తీవ్ర కరువు నెలకొనడం వల్ల సుమారు 50వేల మంది వ్యవసాయ కార్మికులు వలస వెళ్ళడం జరిగిందని గత 12 ఏళ్ళ మంది ఈ ప్రాంతంల్లో కరువు తాండవిస్తున్న గత ప్రభుత్వం శాశ్వత కరువు నివారణా పనులు చేపట్టనందున కార్మికులు అలవాటుగా వలస వెళ్ళడం జరుగుతున్నదనీ. వ్యవసాయ కార్మికుల బాగోగులు చూసేందుకు తెలుగుదేశం ప్రభుత్వం కంకణం కట్టిందని ఆయన అన్నారు. జిల్లాలో సుమారు 1లక్ష మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని వారి బాగోగులు గురించి జిల్లా స్థాయిలో చర్చలు జరిపి న్యాయం కలిగించేందుకు తమ సంఘం కృషి చేస్తున్నదని శ్రీ పంజప్ప తెలిపారు. యిదిలావుండగా ఆలూరు పట్టణంలో సుమారు 2 వందల హమాలీ కార్మికులకు ప్రభుత్వ వెంటనే యిండ్లస్థలాలు కేటాయించాలని మండల టి.ఎన్.టి.యు.సి. నాయకులు విజ్ఞప్తి చేశారు. గత ఏడాది మంత్రి శ్రీ కె.యి. కృష్ణమూర్తి ఆలూరు పర్యటన సందర్భంగా వచ్చినప్పుడు హమాలీ సంఘం యిండ్ల స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించడం జరిగిందని ఈ మేరకు మంత్రి జిల్లా కలెక్టరుకు తగు ఆదేశాలు జారీచేసి ఏడాది దాటినా కార్యరూపం దాల్చలేదని మంత్రి ఆదేశాన్ని అధికారులు బుట్టదాఖల చేశారని నాయకులు ఆరోపించారు. ఈ విషయం జిల్లా కలెక్టరుతో సంప్రదించి హమాలీలకు యిండ్ల స్థలాలు మంజూరుకు తనవంతు కృషి చేస్తానని టి.ఎన్.టి.యు.సి. కార్యదర్శి శ్రీ అయన చెప్పారు. యిదిలా వుండగా సంజప్ప నాయకులకు హామీయిచ్చారు.

సమ్మెకు ఇది సమయంకాదు

రాజంపేట, నవంబరు 27 : కరువు, వరదల సమస్యలతో రాష్ట్ర ప్రజలు సతమతమవుతున్న ఈ సమయంలో ప్రజా సంక్షేమం విస్మరించి సమ్మెచేయడం ఎస్టీవోలకు న్యాయసమ్మతం కాదని మంత్రి శ్రీ రత్నసభాపతి విమర్శించారు. రాష్ట్రంలో సాధారణ ప్రజల తలసరి ఆదాయం నెలకు రు. 144 ఉండగా, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కనీస వేతనం వెయ్యిరూపాయలుండిందని, ఉద్యోగులు ఇతర ప్రజాసంక్షేమం కూడా దృష్టిలో ఉంచుకోవాలని ఆయన అన్నారు. సమ్మె విరమించి, సామరస్య ధోరణిలో తమ డిమాండ్లను గురించి ప్రభుత్వంతో చర్చించి ప్రజాసంక్షేమానికి పాటుపడాలని ఆయన కోరారు.

సహకార సంస్థలలో ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న సింగిల్ విండో పద్ధతి రైతులకు ప్రయోజనకారి కాగలదని, ఈ పద్ధతిని ప్రవేశపెట్టడంలో ప్రజలు, అధికారులు ప్రభుత్వంలో సహకరించాలని మంత్రి అన్నారు. వెనుకబడినతరగతుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలుచేయూత నివ్వాలని ఆయన కోరారు.

శ్రీ రత్న సభాపతి మంత్రి పదవి స్వీకరించి స్వంత నియోజక వర్గానికి విచ్చేసిన సందర్భంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఆయన గౌరవార్థం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయనను ఘనంగా సన్మానించారు.

గ్రామీణ క్రాంతి పథం కార్యక్రమంలో రాజంపేట పాత బస్ స్టాండు సమీపంలో టౌన్ హాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని మంత్రి తమకు హామీ ఇచ్చారని గ్రామ సర్పంచు శ్రీ పి. సంపత రెడ్డి తెలిపారు. నిర్మాణ వ్యయంలో 25 శాతం గ్రామ పంచాయతీ భరిస్తుంది. (కం)

సంఘాలు : ఎన్నికలు

దోమలగూడా మున్సిపల్ డివిజన్ వి.జె.ఎ. ఎన్నికలు. ముక్తీరాదాద్ నియోజక వర్గ వి.జె.పి. కార్యదర్శి శ్రీ కె. పరమేశ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ క్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అధ్యక్షులు : శ్రీ పి. సత్యనారాయణ ఉపాధ్యక్షులు : శ్రీ వై. రామిరెడ్డి, పి. బాలకృష్ణ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. అంజనేయులు కార్యదర్శులు శ్రీ యస్. యాదగిరి శ్రీ యం. కొండా కోశాధికారి శ్రీ కె. అంజనేయులు కార్యవర్గసభ్యులు మరో ఏడుగురు.

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం తాలుకా మహేశ్వరంలో అంబిస్కర్ అసోసియేషన్ ఇటీవల ఏర్పాటయింది.

ప్రెసిడెంట్ శ్రీ హెచ్. చంద్రయ్య వైస్ ప్రెసిడెంట్ : శ్రీ పి. పాండయ్య జనరల్ సెక్రటరి : శ్రీ లింగయ్య జాయింట్ సెక్రటరి శ్రీ టి. రాములు ఆర్గనైజింగ్ సెక్రటరి : శ్రీ దేవిడ్ కల్చరల్ సెక్రటరి శ్రీ ఎం. యాదయ్య ట్రెజరర్ శ్రీ జి. జంగయ్య.

కార్యవర్గాలు

ఆలూరు నియోజకవర్గ భారత రాష్ట్ర విద్యార్థి సమాఖ్య అధ్యక్షులుగా సయ్యద్ మన్సూర్ బాషా, ఉపాధ్యక్షులుగా టి. విజయకుమార్, కార్యదర్శిగా ఎం. సంప్యాయన్, సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఆలూరు తాలూకా సామూహిక గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సంఘానికి అధ్యక్షురాలిగా పద్మావతి, కోశాధికారిగా అమీరున్నిసా, కార్యదర్శిగా శ్యామలమ్మ, తమ్మిరెడ్డి, ఉపాధ్యక్షురాలిగా పద్మావతి, కోశాధికారిగా అన్నపూర్ణ ఎన్నికయ్యారు. (కం)

లారీ ఢీ కొని బాలుని మృతి

గుత్తి, నవంబరు 27 : గుత్తికి మూడు కిలోమీటర్ల దూరంలోగల బాలుంబుమ్మ గుడిపల్లి గత మంగళవారం ఉదయం లారీ ఢీకొనడంలో 7 సం. బాలుడు అక్కడికక్కడే మరణించాడు. లారీ ప్రాంతానికి చెందిన కొందరు బాట గుండు అమ్మ దేవతను కొలవడానికి వస్తూండగా పెద్దవాడు దేవతపూజ చేస్తుండగా వరం భవయ్య అనే బాలుడు ఆడుకుంటూ రోడ్డుమీదికి వచ్చాడు. కర్నూలు నుంచి గుత్తికి వస్తున్న ఒక లారీ బాలుని దూసుకొని వెళ్ళడంతో ఆ బాలుడు అక్కడికక్కడే మరణించాడు. గుత్తి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

జేబు దొంగలు దొరికారు

కేపమరి, దాదుబాపు, గిద్దయ్య అను దుగ్గుడు వ్యక్తులు స్థానిక అర్.టి.సి. బస్టాండులో తచ్చాడుతుండగా పోలీసులు పట్టుకొన్నారు. 14 నం. నుండి 20 నం.లోపు గం ఈ వ్యక్తులు కర్నూలుజిల్లాకు చెందిన వారని జేబులు కొట్టడంలో ప్రసిద్ధులని తెలిసింది.

పోరాటాలెరుగని ప్రపంచం కావాలి

(1 వ పేజీ తరువాయి)

నున్నారు. ప్రజల దృక్పథం విస్తృతంగా మారాలి. శాంతి, పరస్పర గౌరవం సహనం పరస్పర ధ్యేయం కావాలి.

యుద్ధప్రకారం, విద్వేష ప్రచారం నిషేధించబడాలి. ఇలాంటి చిత్తవానికి దారితీసే విధానాలను నిరసించాలి, అణ్వస్త్రాల వ్యాప్తి అంతరిక్ష ఆయుధాల అభివృద్ధి అణ్వస్త్రాయుధం ఎన్నడూ సంభవించరాదన్న విశ్వాసానికి విఘాతం కలిగిస్తాయి.

అంతర్జాతీయంగా ఎలాంటి ఆయుధాలు నిలవకుండా చర్యలు జరగాలి. అణ్వస్త్రాల అణ్వస్త్రాల పరీక్షలు నిషేధించాలి, రసాయనిక ఆయుధాలను వినియోగించరాదు. అలాగా వాటి అయుధాలను, సైనిక బలగాలను తగ్గించాలని అని ప్రజలలో పెరుగుతున్నారు.

విద్వేషాలను మంత్రి శ్రీ ఎస్. డి. రిచారి యీ ప్రకటన చరిత్రాత్మకమయినదిగా వర్ణించారు. ఆర్థిక చర్యలు ద్వారా రెండు దేశాల మధ్య సహకారం క్రొత్త రంగాలకు విస్తరిస్తుందని సూచించారు. ఈ చర్యలు ప్రపంచ ప్రకారం యు.పి. లోని మెగ్రా పథకం 2400 మె. వా. జల విద్యుత్ ప్రాజెక్టు తరువాతి ప్రాతిపదికపై రష్యా నిర్మిస్తుంది. వారాలో కర్మాగార విస్తరణ. అమోనియా రణంలు తోడ్పడుతుంది.

కాన్పరెన్స్ ఒప్పందాలపై శ్రీ రిచారి రష్యా విదేశాంగ మంత్రి శ్రీ ఎడ్వర్డ్ షేవర్డ్నాడ్జే సంతకం చేశారు. పరితంగా తాష్కెంట్, నవాబ్యాంలో భారత కాన్సులేట్లు ఏర్పాటవుతాయి.

మానవహక్కులు మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు దేశాల సాంస్కృతిక పంపిణీలు గురించిన ఒప్పందంపై సంతకం చేశారు.

టెన్ కమాండ్ మెంట్స్

అణ్వస్త్రరహిత, అహింసాయుత, స్వేచ్ఛాప్రపంచ నిర్మాణానికి ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ, రష్యా నాయకుడు శ్రీ గోర్బచెవ్ సంతకాలు చేసిన ఢిల్లీ ప్రకటనలో క్రింది 10 సూత్రాలు పాటించాలని కోరాడు.

1. శాంతియుత సహజీవనం అంతర్జాతీయ సంబంధాలలో తప్పనిసరిగా సర్వసాధారణ సూత్రం కావాలి.

2. మానవ జీవితం సర్వోత్తమమైనదిగా గుర్తించబడాలి.

3. అహింస సమాజ జీవితానికి ప్రాతిపదిక కావాలి.

4. భయ, అనుమానాలస్థానే అవగాహన, సమ్మేళనం చోటుచేసుకోవాలి.

5. ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యానికి ప్రతిదేశానికిగల హక్కును తప్పకుండా గుర్తించాలి, గౌరవించాలి.

ఆయుధాలపై ఖర్చుచేసే వనరులను సామాజిక, ఆర్థికాభివృద్ధికి మళ్లించాలి.

(7) సజావుగా వైద్యుక్తిక అభివృద్ధికి అవసరమైన పరిస్థితులను గ్యారెంటీ యివ్వాలి.

(8) ప్రపంచ సమస్యల పరిష్కారానికి మేధా సంపత్తిని, సాధన సంపత్తిని వుపయోగించాలి.

(9) భయంకరమైనయుద్ధస్థితిపోయి సమగ్ర అంతర్జాతీయ భద్రతను అభివృద్ధి తీయాలి.

(10) అణ్వస్త్ర రహిత, అహింసాయుత, స్వేచ్ఛా ప్రపంచం అవిష్కరణకుగాను నిరాయుధీకరణకై నిర్దిష్టమైన పత్యరచర్య తీసుకోవాలి.

ప్రభుత్వ దమనచర్యలకుపోరాటం సాంగు చల్లారదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 27 :

సమ్మెచేస్తున్న నాయకులపై ప్రభుత్వం దమన చర్యలు కొనసాగిస్తే సమ్మె ఉధృతి ఎంతమాత్రం తగ్గదని ఉద్యోగుల, కార్మికుల పోరాట సమితి హెచ్చరించింది.

ఉద్యోగుల నాయకులను అరెస్ట్, సస్పెన్షన్, బర్తరఫ్‌లు చేయడం వంటి ప్రభుత్వ అణచివేత చర్యలతో ఉద్యోగులు తమ కోర్కెలు సాధించుకొనే వరకు పోరాటం కొనసాగించాలన్న పట్టుదల పెరుగుతుందని సమితి పేర్కొన్నది.

పోరాటసమితి కన్వీనర్ శ్రీ వి. పూర్ణచందర్రావు, సభ్యులు సర్వశ్రీ ఇ. రామారావు, వై. శ్రీరాములు, జి. రామచందర్, కె. వెంకటేశ్వర్లు, బి. అంజనేయులు, వి. కోటేశ్వరరావు గురువారం పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, సమ్మెచేస్తున్న ఉద్యోగులతో ప్రభుత్వప్రధాన కార్యదర్శి చర్చలుజరుపుతారని ముఖ్యమంత్రి నిన్న ప్రతిపక్షం వారికి చెప్పి, పరోక్షంగా ఉద్యోగుల నాయకులకు జాతీయభద్రత చట్టం క్రింద అరెస్టుచేయడంద్వారా రాజకీయ స్వప్రయోజనాలకు ముఖ్యమంత్రి ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారనే విషయం ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారు.

పోరాటసమితి నాయకులు సర్వశ్రీ జి.ఎం. కాశీవిశ్వనాథం, కె. వి. కె. సుబ్రహ్మణ్యం, యు. అంజనేయులు, వి. భద్రయ్య, మహమ్మద్‌గౌస్ద్దీన్, లను హైదరాబాదులోను, మచిలీపట్నంలో శ్రీ ఎం. కృష్ణమూర్తిని పోలీసులు ఈరోజు జాతీయభద్రతా చట్టం క్రింద అరెస్ట్ చేయడాన్ని పాట ఖండిస్తూ, వీరందరిని ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్.జి.ఓ.లతో చర్చలు జరపవలసిందిగా ప్రభుత్వ కార్యదర్శిని ఆదేశిస్తామని ప్రతిపక్షాలకు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఉద్యోగుల నాయకులపై ఇలాంటి కక్ష సాధింపు చర్యలను గమనించ వలసిందిగా విన్న మధ్యవర్తిత్వం వహించిన రాజకీయ పార్టీలకు వారు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం అరెస్టులు చేస్తున్నందున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుండి ఫోన్ వస్తే సంప్రదింపులకు వెళ్ళాలన్న మీ వైఖరిలో మార్పు వచ్చిందా అన్న ప్రశ్నకు మార్పు ఎమీ లేదన్నారు. మిమ్మల్ని గూడా అరెస్ట్ చేస్తే ప్రభుత్వంలో ఎవరు చర్చలు జరుపుతారని అడగ్గా, ఎన్.జి.ఓ. లకు. కార్మికులకు నాయకత్వం కొరతలేదని వారు సమాధానమిచ్చారు.

నిందిగా కార్పొరేషన్ల నిధులకి గూడా పిలుపు ఇవ్వవలసి వస్తుందని వారు హెచ్చరించారు. అప్పుడు ప్రజలకు ప్రభుత్వమే జవాబుదారీ కావలసి వస్తుందన్నారు.

సమ్మెచేస్తున్న ఎన్.జి.ఓ.లు. కార్మికులకు మద్దతుగా ప్రభుత్వ రంగ సంస్థలలోని 50వేల మంది గురువారం సమ్మె చేశారు. ఈ ఒక్కరోజు సమ్మె విజయవంతమైనట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగుల సమన్వయ కన్వీనర్ శ్రీ ఎం. జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ కె. శేషమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. మాధవరెడ్డి, కార్యదర్శి శ్రీ ఎం. లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ నాయకుల అరెస్టులను వారు తీవ్రంగా ఖండిస్తూ వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

శాంతియుతంగా సమ్మె చేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం జాతీయ భద్రతా చట్టం క్రింద అరెస్టు చేయడాన్ని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల, కార్మికుల సమాఖ్య ఖండించింది. ప్రజాస్వామ్యాన్ని గూర్చి పదే పదే పల్లించే తెలుగుదేశం ప్రభుత్వం ఇటువంటి నిరంకుశ ధోరణి అవలంబించడం ప్రజాస్వామ్యవిరుద్ధమని సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రభాకర్ నాయర్ విమర్శించారు.

అణచివేత చర్యలకు స్వస్తి చెప్పి, ఉద్యోగుల న్యాయమైన కోర్కెల పరిష్కారానికి కృషి చేయవలసిందిగా శ్రీ నాయర్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు.

నాసా కింద సత్తిరెడ్డి అరెస్ట్

వరంగల్, నవంబర్ 27 : తెలంగాణా ఎన్జీవోల సంఘం వరంగల్ విభాగం అధ్యక్షుడు, తెలంగాణా ఉద్యోగుల సమన్వయ సంఘానికి చెందిన జిల్లా విభాగం కన్వీనర్ శ్రీ వి. సత్తిరెడ్డి నేటి ఉదయం నాసా కింద అరెస్ట్ చేశారు.

శ్రీ పాయిరెడ్డి అధ్యక్షతన సమావేశమైన జిల్లా ఉద్యోగుల జిల్లా విభాగం ఈ అరెస్టును ఖండించింది.

ఉద్యోగులు ప్రస్తుతం పొందే వేతనాలకు ఐదులు 25 ఏళ్ళ తర్వాత పొందే గరిష్ట వేతనాలను ప్రభుత్వం పత్రికలలో ప్రకటించడం శోచనీయమన్నారు.

ప్రజలు అందునా ఐదుగురువర్గాల వారు ఇక్కట్లపాలు గాకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ కార్పొరేషన్ల ఉద్యోగులను సమ్మెలో పాల్గొనవద్దని చెప్పామనీ, ప్రభుత్వం ప్రజాస్వామ్య విరుద్ధంగా, అణచివేత చర్యలకు కొనసాగిస్తే విరమణకు సమ్మెలో చేరవలసి వస్తుందని వారు తెలిపారు.

సమ్మె ఉధృతికి సమితి సన్నాహాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, నవంబరు 27 :

ప్రభుత్వ ఉద్యోగుల, కార్మికుల పోరాట సమితి సమ్మెను ఉధృతి చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. డిసెంబర్ 1వ తేదీన వరో హైదరాబాదు కార్యక్రమం నిర్వహించి ముఖ్యమంత్రి నివాసానికి ప్రభోండపైన ఊరేగింపు తీయాలని సమితి నిర్ణయించింది.

ప్రతిపక్షాలు, కేంద్ర కార్మిక సంఘాలతో సంప్రదించి డిసెంబర్ 5వ తేదీలోగా ఆంధ్రప్రదేశ్ బంద్‌ని నిర్వహించాలని గూడా పోరాటసమితి నిర్ణయించింది, వారితో చర్చల అనంతరం బంద్ తేదీ ప్రకటించబడుతుంది.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుతో బుధవారం జరిపిన చర్చల సారాంశాన్ని ప్రతిపక్షాల నాయకులు ఉద్యోగులకు వివరించారు. ప్రభుత్వ ప్రధానకార్యదర్శి నుండి సర్వులకు పిలుపువస్తే వెళ్ళవలసిందిగా వారు పోరాటసమితి నాయకులకు సంప్రదించారు.

అయితే ప్రభుత్వం నుండి ఈ రాత్రి 7 గంటల వరకు పోరాట సమితి వారికి ఎటువంటి ఆహ్వానం రాలేదు.

ఇలా ఉండగా, ఎన్. జి. వోం సమ్మెను సమీక్షించి తమ భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకోడానికి గెజిటెడ్ అధికారుల సంఘ కార్యనిర్వహణ మండలి ఈరాత్రి ఎన్.జి.ఓ. హోంలో సమావేశం జరిపింది.

ఇది ఇలా ఉండగా అనంతపురంలో కలెక్టర్ కార్యాలయం వద్ద పికెటింగ్ జరిపిన 261 మందిని, తిరుపతిలో పురపాలక సంఘ కమిషనర్ కార్యాలయం వద్ద పికెటింగ్ చేసిన 86 మందిని పోలీసులు అరెస్టు చేసినట్లు పోరాటసమితి నాయకులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘ అధ్యక్షుడు శ్రీ జి. ఎం. కాశీవిశ్వనాథంను బర్తరఫ్ చేయడాన్ని తెలంగాణా ఎన్.జి.ఓ.ల సంఘ అధ్యక్షుడు శ్రీ ఇ. రామారావు ఖండించారు.

ఈ నెల 27న సమ్మె చేయవలసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పొరేషన్ల ఉద్యోగుల సంఘాల్ని ఇచ్చిన పిలుపును రాష్ట్ర నిత్యావసర వస్తువుల సంస్థ ఉద్యోగుల సంఘం వ్యతిరేకించింది.

రాష్ట్రం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితుల దృష్ట్యా వేద ప్రజలను ఆదుకొనేందుకు రాష్ట్ర నిత్యావసర వస్తువుల సంస్థ సమ్మెను వ్యతిరేకించాలని శ్రీ ఎన్. ఆదిశేషయ్య అధ్యక్షతన జరిగిన అత్యవసర ఉద్యోగుల సంఘ సమావేశం నిర్ణయించింది.

హిందూపురం మండలం రిజర్వుడు సీటా?

హిందూపురం, నవంబరు 27 : ప్రస్తుత ప్రభుత్వంచే ఏ చర్యలు చేయబడిన, ప్రతిష్టాత్మకమైన మండలాలను జరగనున్న ఎన్నికల్లో ఏ మండలాన్ని రిజర్వు చేస్తారోనని ప్రజలు ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు. ఈ తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోగల పరిగి, హిందూపురం మండలాలను రిజర్వేషన్ కోటాలోకి చేరుస్తున్నారన్న విషయం నాయకులలో కలకలం సృష్టించింది. ప్రతి సమావేశంలోను అట్టడుగు వర్గాల అభివృద్ధి తన ధ్యేయమని వాగ్దానాలు చేసే ముఖ్యమంత్రి తన స్వంత నియోజక వర్గంలోని హిందూపురం మండలాన్ని తప్పకుండా రిజర్వు చేస్తారని పలువురు భావిస్తున్నారు. ప్రస్తుతం హిందూపురం మండలానికి పాంక వర్గస్థానిక అధ్యక్ష పదవి రెడ్డి జిలానికి చెందినవారు నిర్వహిస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో కూడా దేశం టికెట్ తనకే వస్తుందని ఆయన భావిస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ రిజర్వేషన్ల విషయం వచ్చేవరికి అందరికి ఆసక్తి ఏర్పడింది. హిందూపురం మండలాన్ని రిజర్వు చేస్తే ప్రస్తుతం వున్న నాయకులలో కొంతమంది త్రీవ్రంగా అసంతృప్తి చెందే అవకాశాలు వున్నట్టు

నవ చలనచిత్ర వారపత్రిక

సినిమా రంజని

3-12-86 సంచిక

ఆనందపు ఆకర్షణలు!!

* సినిమా సంగీతంలో 'మెలోడి' తగ్గి-మోత ఎక్కువవుతుంది!
  —'సంగీత సామ్రాట్' ఆవేదన
* "నేను హీరోయిన్ కాదు..."
  —ఒక సుప్రసిద్ధ 'నటీమణి' మాటల మూటలు
* "జీవితంలో 'నటన' మంచిది కాదు"
  —నటభూషణుని నాణ్యమైన ముచ్చట్లు
* "నాకున్నది నా కన్న తండ్రి మీద పగ.... సిగరెట్లు మీద సిగరెట్లు కాలుస్తాను"
  —ఓ వర్ధమాన 'కథానాయకి' చెప్తున్న జీవిత వ్యథ?
* ఇంట గెలిచి రచ్చగెలిచిన దర్శకుడు
  —ఎవరా దర్శకుడు?
* నిర్మాత బాపుంటేనే పరిశ్రమకు పచ్చదనం
  —నిర్మాతల సాధక బాధకాల గురించి ఓ ప్రసిద్ధ నిర్మాత సంచలన సందేశం
* "నాకూ-ఆమెకు ఏలాంటి సంబంధం లేదు"
  —ఓ 'కథానాయకుడు' చెప్తున్న యదార్థం. ఎవరా 'కథానాయకుడు?'
* "మేమంటే ఎందుకు చులకన ?"
  —ఓ సూపర్ స్టార్ సూటి ప్రశ్న?- ఎవరా సూపర్ స్టార్ ?
* "భయం పల్లనే మూడ సమ్మకాలు?"
  —ఓ హీరో గట్టినమ్మకం ! ఎవరా హీరో?

.....ఇంకా.....

'అభిమానుల పేజీ'— తారాబలం— జరిగిన కథ- మిర్చీ మసాలా —గరంగరం తాజా సినీ వార్తలు.... ఎన్నో ఆకర్షణలు....మరెన్నో అందచందాలు....

పీ టి తో పాటు

హిందీ సినిమా రంజని ముచ్చట్లు
డిస్కో సీరియల్ మురిపాలు
—ఫాన్ మెయిల్ మధురిమలు—

అట్టమీద మగధీరుడు
చిరంజీవి

మధ్య పేజీ మనోరంజని
"మౌనగాడు"లో అర్జున్, రజని

22వ పేజీకి అలంకారం
"కళ్యాణతాంబూలం"లో హీమాన్ శోభన్‌బాబు

అట్టచివర అందాల భామలు
విజయశాంతి, మందాకిని

24 పుటలు-వెల రెండు రూపాయలు

సినిమా రంజని ★ ఆంధ్రపత్రిక సంస్థనుంచి
మరో ఆణిముత్యం !!

ఆట - పాట - మాట

లలితకళాదర్శిని

చక్కని కవితకు కమ్మని సంగీతం

వ్యక్తిత్వమైనసూ వలువిది వసంతాలు సాహితీ రంగంలో కృషి చేయటం ప్రశంసనీయమైన విషయం. వృత్తి రీత్యా ఇంజనీయరు అయివుండి కూడ ఎంతో కవితా ధారను కనపరచటం శ్రీ ఉండేలమాల కొండా రెడ్డిగారి ప్రత్యేకత. వీరు అయిదుగురు కవితా కన్యలకు తండ్రి. 1946లో మొదటి కావ్యం నేతాజీ వ్రాస్తే, 1986లో అయిదవ కవితా సంపుటి బడినెంరాస్లు వెలువడింది, కవితా వస్తువుగా వివిధ విషయములను తీసికొని రచన సాగించారు, త్యాగరాయ గానసభలో పంతీ వారి అధ్యక్షత్యంలో ఏర్పాటు చేయబడిన సభలో వక్తలు మూల కొండా రెడ్డిగారి కవితా ప్రతిభను అనేక విధాలుగా కొనియాడారు.

ప్రశంసా సభ ఒక ఎత్తైతే, లలిత సంగీత కార్యక్రమం మరొక ఎత్తు. శ్రీవిన్నకోట మురళీకృష్ణ స్వరపరచిన సూలు కొండారెడ్డి గారి గేయాలను అనాటు గాయనులు పాడారు. "హ్యాయింటనా మురళి' గున్నమామిడి కొమ్మ గుబురులో కాలుపున్న గంటు కోయిల రాగి రంతాన శృతి గల్పి' అనే గీతంలో సంగీత కార్యక్రమాన్ని ఆరంభించారు పర్మ. "క్రతురంతా సంసారం' అని నాగేశ్వరరావు ఆలాపిస్తే, లత గారు విశ్వకవి రవీంద్రుని గురించి వ్రాసిన గీతికను పద్యాన్ని చదివినటుల వినిపించింది, "ఉదయా! నీ నాగ సరము!.. అనే కావగేయాన్ని సి.వి. చలం చక్కగా పాడేరు. దీనికి సమకూర్చినసేవద్య పద్య సంగీతంకూడ విన సొంపుగానున్నది. ఎంత చల్లని దానవే పుడమితల్లి అని పాడిన గీతం.

శ్రీమతి కృష్ణకుమారి తగినంతగా రక్తి కట్టించలేక పోయారు. శ్రీ శర్మ నాగేశ్వరరావు కలిసి పాడిన గీతం- "నేయరా! తమ్ముడా!" శ్రవణా నంద కరముగ నున్నది "గర్జించేమబ్బుల్లారా అని శ్రీ కె.యస్.ఆర్. మూర్తి గాడు అలాపించిన గీతానికి నేపథ్యగానం చక్కగా నున్నది. ఎదారిలో నీటితై ఎందుపరా వెదికేవు:" అనే చక్కని భావ ప్రవాహమైన గీతాన్ని శ్రీ ఏమ్. ఎస్. శర్మ ఆలపించారు. అటుంనే

శ్రీ ఎం. ఆర్. కె. ప్రభాకరరావు ఓమహా కవి! కాళిదాసా' అనే గీతికను చక్కని స్వరంలో ఆలాపించారు. సత్య నారాయణ మూర్తి పాడిన నేతాజీ 'ఆంధ్రకేసరి పద్యాలు రక్తికట్టినవి.

అనాటి లలితసంగీత విభావరికిసహకారం అందించినవారు-శ్రీ దేవరపల్లాటు శ్రీ బ్రహ్మానందముఅరన్ సురేష్ హరియు మనోకవయులిన్, సునీల్‌తల్లా. రాజు మహాకాన్ రిదెమొ వీరందరి సహకారంలో అనాటి లలిత సంగీత కార్యక్రమం అనందదాయకముగ జరిగినది.

గాయత్రి.

మూలవేతనం పెంపుకైదేశీయవైద్యసిబ్బందివిజ్ఞప్తి

నిర్మల్, నవంబరు 27 : ఇందిరా గాంధి జన్మదిన మరియు ఇండియన్ మెడిసిన్ హోమియోజాతీయ పమైక్యతా దినోత్సవ సందర్భంగా ఇండియన్ మెడిసిన్ డిపార్టుమెంట్ ఉద్యోగస్థులు మూలవేతనం పెంచాలని, వాషింగ్ హైస్కూల్ అవరణలో శ్రీ ఉప్పల అలవెన్స్ ఇవ్వాలని, మూడు జతల మదన మోహన్‌రావు లెక్చరర్ యూనిఫారంలను ఇవ్వాలని ఇండియన్ మెడిసిన్, హోమియోపతి డిపార్టుమెంట్ నిర్మల్ యూనియన్ సమావేశం కోరింది. ఇటీవల జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు శ్రీ ఎం. గౌస్ హుజ్ధయ్యారని, స్థానిక బ్రాంచ్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎన్. సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

పంపిణీకై చర్యలు

ప్రజలకు నిత్యావసర వస్తువులు లభించేలా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకొంటున్నామని నిర్మల్ ఎం.ఆర్.వో రామన్‌రావు తెలిపాడు. ఎన్.జి.వో. కాపమ్మె మూలంగా లక్ష్మణబాందా. దిలోర్‌పూర్, పారంగపూర్ మండలములకు కూడా ఏర్పాట్లు చేసి పంపిస్తున్నట్లు మూడు మండలాలకు తన ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నట్లు ఆయన అన్నాడు.

సింగాపూర్ గ్రామాన్ని ఖానాపూర్‌లో చేర్చాలి

ఖానాపూర్ సమితిలోనే సింగాపూర్ గ్రామాన్ని ఖానాపూర్ మండలంలోకి మార్చాలని గ్రామస్థులు కోరుతున్నారు. 12 కి.మీ. దూరంలోని ఖానాపూర్ మండలంలో ఉండక 30 కి.మీ. దూరంలో ఉన్న కడెం మండలంలోకి సింగాపూర్ మ చేర్చడంవల్ల ఇబ్బందిగా ఉందని, సింగాపూర్ చుట్టు ప్రక్కల గ్రామాల్ని ఖానాపూర్ మండలంలో చేర్చి ఈ గ్రామాన్ని కడెం మండలంలో చేర్చాలని గ్రామస్థులు అధికారులను, ప్రజానాయకులను కోరుతున్నారు. ప్రభుత్వం పానుభూతితో పరిశీలించి సరైన న్యాయం చేకూర్చాలని ప్రజలు అభ్యర్థించారు.

గ్రంథాలయ వారోత్సవాలు

నిర్మల్ పట్టణంలో 19వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు వైభవంగా జరిగాయి. వారం రోజుల ఉత్సవ సందర్భంగా స్థానిక పరమ్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థులచే నెహ్రూజయంతి, గ్రంథాలయ వారోత్సవము ప్రధానోపాధ్యాయులు శ్రీ మల్లేష్ చే ప్రారంభించారు. ప్రార్థనానంతరం పిల్లలచే పాటల పోటీలో గెలుపొందిన వారికి డా॥ ఎం. సత్యనారాయణ బహుమతులు పంచి పెట్టారు. వైద్యులు శ్రీ ఎ. చంద్రకాంతారావు సందర్భ సమర్పణ గావించారు.

ఈ నెల 17వ తేదీన నిర్మల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శ్రీ ప్రకాశ్‌రావు అధ్యక్షతన శ్రీయుతులు టి. రాములు, గంగాధర్‌ల పర్యవేక్షణలో "విద్యా విజ్ఞాన వికాసాలకు గ్రంథాలయ పాత్ర" అన్న అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ చంద్రకాంతారావు బహుమతులు అందచేశారు.

తేది 19న దివంగత మాజీ ప్రధాని

కొత్త మండల విధానంపై త్వరలో ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, నవంబరు 27 : కొత్త మండలాల విధానాన్ని ప్రభుత్వం త్వరలో ప్రకటిస్తుందనీ, రాజ్యాంగ మండలాలు సరళమైన ధరలకు లభించడం వంటి వివిధ విషయాలు ఈ విధానంలో భాగంగా తలపెట్టనున్నారనీ రోడ్ భవనాల ప్రధాన్యోద్యోగాల పథకంలో పరిశ్రమలమంత్రి శ్రీ జలగం వెంగళరావు పేర్కొన్నారు.

పాక్‌కు 'అవాక్'లు-సీసాకు మించిన మాత్రలు

న్యూయార్క్, నవంబరు 27 : అమెరికా ఒకవేళ అత్యంత ఆధునిక యుద్ధ విమానాలు అవాక్‌లను, ఇతర సైనిక పరికరాలను పాకిస్తాన్‌కు సరఫరా చేస్తే దక్షిణ ఆసియా ప్రాంతంలో తీవ్ర పరిణామాలు ఏర్పడగలవని అమెరికా నివుణులు అభిప్రాయ పడుతున్నారు.

హార్వర్డ్ క్లబ్‌లో ప్రపంచ వ్యవహారాల్లో భారత్ అనే అంశంపై ఏర్పాటయిన ఒక గోష్ఠిలో విదేశీ సంబంధాలకు చెందిన కౌన్సిల్‌లోని సీనియర్ సభ్యుడు శ్రీపాల్ క్రీవ్‌ఫిల్డు మాట్లాడుతూ, పాకిస్తాన్ కున్న శక్తికి మించి అయుధాలను మేము (అమెరికన్లం) వారికి అందిస్తున్నాం. అదునికత విషయంలో కూడా అలాగే వారి శక్తికి మించిన అధునిక అయుధాలను వారికి అమ్ముతున్నాం అని తెలిపాడు.

ఈ విషయంలో అమెరికా విధానం మారుతుందని తాను భావించడం లేదని అయన వ్యాఖ్యానించాడు. అంతర్జాతీయ శాంతికి సంబంధించిన కార్నెగి సంస్థలోని సీనియర్ సభ్యుడు శ్రీ సెలిగ్ హారిసన్ కూడా ఇదే అభిప్రాయాలు వ్యక్తంచేశారు. ఈ గోష్ఠిని అమెరికా విదేశాంగ విధానానికి సంబంధించిన జాతీయ సంఘం ఏర్పాటు చేసింది.

అఫ్ఘన్‌కు భారత్ శిక్షణ

అఫ్ఘనిస్థాన్ సైనికదళాలకు శిక్షణ ఇవ్వడానికి భారతదేశం తమ సాయుధ నిబ్బందిని అఫ్ఘన్‌కు పంపిందని ప్రీడం హౌస్‌లోని అఫ్ఘన్ సమాచార కేంద్రం డైరెక్టర్ కుమారి రోపన్నేగ్లాస్ ఆరోపించారు. శ్రీలంకలోని తమిళులకు కూడా న్యూఢిల్లీ సైనిక సహాయాన్ని అందిస్తున్నదని కూడా ఆమె ఆరోపించారు.

వెంటనే అక్కడ ఉన్న భారత కౌన్సిల్ జనరల్ శ్రీ పి. అలాన్ సహదేవ్ లేచి, కుమారి కాస్ ఆరోపణలను ఖండించారు. అఫ్ఘనిస్థాన్‌కు, శ్రీలంక తమిళులకుగానీ ఏ విధమయిన సహాయాన్ని అందించడంలేదని ఆయన స్పష్టం చేశారు. వాస్తవానికి శ్రీలంకలోని పేర్పాటువాద సంస్థలనికి శాంతియుతమైన పరిష్కారంకోసం భారత్ కృషి చేస్తున్నదని ఆయన చెప్పాడు.

తొలుత శ్రీ సహదేవ్ ఈ గోష్ఠి నుద్దేశించి మాట్లాడుతూ, 1985 జూన్‌లో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అమెరికా పర్యటన జరిపి వెళ్ళిన తర్వాత ఉపు అందుకున్న అమెరికా-భారత్ సంబంధాలకు ఇస్లామాబాద్‌కు అవాక్ విమానాలను సరఫరా చేయాలని వాషింగ్టన్ తీసుకున్న నిర్ణయం అటంకం కలిగించిందని శ్రీ సహదేవ్ అన్నాడు.

ప్రేక్షకుల అనుమానాలను శ్రీ క్రీవ్ ఫిల్డు నివృత్తి చేస్తూ, 1985 లో శ్రీ రాజీవ్‌గాంధీ జరిపిన అమెరికా పర్యటన ఘనవిజయం సాధించిందనీ అమెరికా విదేశాంగ విధాన నిర్మాణం కన్లు తెరిపించిందనీ, అయితే ఆ తర్వాత దాని ప్రభావం తగ్గిపోయిందని వివరించారు.

రాష్ట్రంలో త్వరలో చేనేత సాంకేతిక సంస్థ ఏర్పాటు

నిడుదవోలు, నవంబరు 27 : ఏడవ ప్రణాళికాకాలంలో కేంద్ర సహాయంతో రాష్ట్రంలో చేనేత పరిశ్రమకు సంబంధించిన సాంకేతిక సంస్థ ఏర్పాటు ప్రతిపాదన పరిశీలనలో వుందని కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ ఎం.వి.కె. అగ్నిహోత్రి రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యకు ఈ విషయం చెప్పారు.

తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, అంధ్రలో యింతకముందే ఈ సంస్థలను ప్రారంభించారని శ్రీ కోటయ్య యిక్కడ పత్రికల వారితో చెప్పాడు. చేనేత పరిశ్రమలోని అన్ని విభాగాలలో ఈ సంస్థలు శిక్షణ యివ్వడంతో పాటు పరిశ్రమాభివృద్ధికి పరిశోధనలు సాగిస్తాయని ఆయన తెలిపాడు

భారత్‌లో భూమి విలువ రు 98000 కోట్లు

భోపాల్, నవంబరు 27 : భారత దేశంలోని భూమి విలువ రు.98,000 కోట్లు దాటి వుంటుందని రిజర్వ్ బాంక్ గవర్నర్ శ్రీ ఆర్. ఎన్. మల్హోత్రా తెలిపాడు.

1971లో రు 61,500 కోట్లు వున్న భూమి విలువ 1975 నాటికి రు 98 వేల కోట్లకు చేరుతుందని ఆయన అన్నాడు. 1950 దశకంలో వున్న భూమి విలువలో పోలిస్తే 1960,1970 దశకాలలో ఆ విలువ విపరీతంగా పెరిగి పోయిందని ఆయన అన్నాడు. భారత జాతీయ ఆదాయ, సంపదల పరిశోధనా సంస్థ వారు నిర్వహిస్తున్న 'భారత్ వాస్తవ సంపదల అంచనా' పథకాన్ని ప్రారంభిస్తూ ఆయన యీ విషయాన్ని తెలిపాడు.

మిషనరీల అపహరణ

పుపుటో, నవంబరు 27 మొజాంబిక్ తూర్పు ప్రదేశమైన నమితి నమ్మలు ముగ్గురు పోర్చుగీసు మతప్రచారకులను 18మంది సాయుధులు బందీలుగా పట్టుకెళ్ళారట్ల మొజాంబిక్ వార్తాసంస్థ తెలిపింది. ఉత్తర మొజాంబిక్‌లో ఉలాంగు పట్టణంపై తిరుగుబాటు దళాలు దాడి సాగించినపుడు ముగ్గురిని పట్టుకున్నారు. ఈ దాడికి ఫ్రెటోరియా ప్రభుత్వ సహకారం వున్నది.

ఏడాది పనికందునటే 8మంది లోపు వయసుగల బాలుడు నెంబ్రస్ మొజాంబిక్‌లోని ఒక అనాథాశ్రమం నుండి తిరుగెళ్ళాడు. ఆ విషయం అధికారి తెలియలేదు.

నీటిపారుదల సామర్థ్యం పెంపు

న్యూఢిల్లీ, నవంబరు 27 : భారత్‌లో నీటిపారుదల సామర్థ్యం 1951లో ప్రణాళికా బద్ధ అభివృద్ధి ప్రారంభమైన నాటి నుండి అద్భుతమైన ప్రగతి సాధించిందని పత్రికా అమలు శాఖ మంత్రి శ్రీ ఘనీఖాన్ చౌదరి తెలిపారు.

తన మంత్రిత్వశాఖకు సంబంధించిన పార్లమెంటరీ సంప్రదింపుల సంఘ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ అయన ఆరవ ప్రణాళికాంతానికి నీటిపారుదల సౌకర్యాలు 650 లక్షల హెక్టార్లకు అందుతాయని అన్నారు. ప్రణాళికా పూర్వలక్ష్యం 226 లక్షల హెక్టార్లు మాత్రమే.

ఎడవ ప్రణాళిక ప్రయోజనాలను పిద్దింప చేయటానికిగాను మలిదశలో వున్న ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. 1987-88 వార్షిక ప్రతిపాదనలు రూపొందించటంలో 1986 ఇరవై సూత్రాల కార్యక్రమాన్ని దృష్టిలో వుంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను ప్రణాళికా సంఘం సంహ యిచ్చిందని శ్రీచౌదరి తెలిపాడు.

ఉద్యోగుల సమ్మెపట్ల నిర్మాణాత్మకమైన ప్రాధాన్యతనూ ప్రభుత్వ అనుపత్రి.

కుష్ఠు ఆరోగ్య కేంద్రంపై ఆరోపణల ఖండన

నల్లగొండ, నవంబరు 27 : నల్లగొండ కుష్ఠు నివారణ కేంద్రం పై కొన్ని పత్రికలలో (ఆంధ్రపత్రిక కాదు) కొన్ని ఆరోపణలు వెలువడ్డాయి. సమగ్ర పరిశోధనలు లేకుండా, నిజానిజాలు తెలుసుకోకుండా ఆ పత్రికలలో ఇటువంటి ఆరోపణలు రావడం చాలా విచారకరమని నల్గొండ కుష్ఠు ఆరోగ్య కేంద్రం డైరెక్టరు డా. లూజి పెట్టాని విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన ఈ క్రింది విజ్ఞానిజాలను వివరించారు.

ఈ సంస్థపై అయ్యే ఖర్చును జర్మన్ కుష్ఠు నివారణ సంఘం భరిస్తోంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుండి ఎలాంటి విరాళం రావడంలేదు. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వ శాఖ జాతీయ కుష్ఠు నివారణ కార్యక్రమ నిబంధనలను, కార్యక్రమాలను ఈ కేంద్రం పాటించడం లేదనడం నిరాధారం. డా. ఎస్. హుస్సేన్ తన కాంట్రాక్టు పూర్తయిన తరువాత తిరిగి పునర్నియమించుకోని కారణంగా వెళ్ళిపోయాడు. అయనను ఉద్యోగం నుండి తొలగించలేదు.

జాతీయ కుష్ఠు నివారణ పథకం క్రింద, నల్లగొండ కేంద్రం. ఈజిల్లాలోని మిర్యాలగూడ, నిడమనూడు దేవరకొండ తాలూకాలలోని 400 గ్రామాలలోని 9,600 మందికి కుష్ఠు వ్యాధి నివారణ చికిత్సలు చేసింది. కేంద్రంలో 130 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. వారి జీతాలు 89ంద లక్ష రూపాయలు అవుతున్నాయి. నాన్ మెడికల్ అసిస్టెంటుకు నెలకు వెయ్యి రూపాయలు జీతం యిస్తున్న కేంద్రం ఇది ఒక్కటే. కుష్ఠు వ్యాధులకు ఉచితంగా చికిత్స చేసే వార్డులో 200 పడకలున్నాయి.

అనంతపురం విలేకరుల బృందం ఈ కేంద్రం లోని పలు విభాగాలను సందర్శించారు. వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను, వారు తయారు చేస్తున్న తోలు వస్తువులు, పెంచుతున్న పండ్లతోటలు, చికిత్స పూర్తయిన మహిళా రోగులు నిర్వహిస్తున్న కుట్టుపని విభాగాలను విలేకరులు చూశారు. (ని)

ఆత్మకూరులో ఆయుర్వేద వైద్యశాలకై వినతి

ఆత్మకూరు, నవంబరు 27 : ఆత్మకూరు పట్టణంలో ఆయుర్వేద వైద్యశాల నెలకొల్పాలని ప్రజలు కోరుతున్నారు.

అవేర్‌కు మరో అవార్డు

శ్రీ పి.టి.ఎస్. మాధవన్

అవేర్ చైర్మన్

అవార్డు తీసుకొంటున్న సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నాం. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారికి ఐయోగావ్ గురించి తెలిపి దాని అభివృద్ధికి ప్రోత్సహించినందుకు అవేర్ తరపున ఈ అవార్డును స్వీకరించారు. అవార్డు ప్రదానంచేసిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి, నెడ్‌కాప్‌కు మా కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాం.

హరిజన గిరిజన సేవాసమితి
సభ్యులు
ఖమ్మం జిల్లా

(ADVT)

DEPARTMENT OF ATOMIC ENERGY
DIRECTORATE OF PURCHASE AND STORES

On behalf of the President of India, the Director, Directorate of Purchase and Stores, Department of Atomic Energy, Bombay, invites tenders as detailed below. The price of the tender documents is indicated in brackets against each item

1. DPS : BARC : EEQ : 6695 due on 4.12.86 (Rs. 250)
Centrifugal fans, FRP lined, as per drawing and tender specification for BARC, TROMBAY, Bombay-85-Qty. 6 Nos.

2. DPS : RRC : MTL : 660 due on 15.12.86 (Rs. 75)
Tinned stranded conductors and Copper rods as per Tender Specifications-Qty. approximately 3380 Kgs.

3. DPS : AMD : TOOL : 298 due on 15.12.86 (Rs. 50)
Hook jaw for pipe wrenches as per tender specification-Qty. 1488 Nos. of various sizes.

4. DPS : BARC : EEQ : 6694 due on 23.12.86 (Rs. 50)
Fast Power diodes assembled along with heat sinks with V—2000 V or 2500 V and as per tender specification for BARC. Trombay, Bombay-Qty. 45 Nos.

5. DPS : HWP : TPT : 240 due on 29.12.86 (Rs. 250)
Manufacture and supply of sodium sulphide flakes conforming to purchaser's tender specifications required for Heavy Water Project at Kota, Rajasthan-Qty. 280 MT.

6. DPS : KARP : ENG : 16 due on 30.12.86 (Rs. 50)
Design, manufacture, supply and transportation of hand operated Chain Pulley blocks and Trolleys as per tender technical specification-Qty. As mentioned in tender technical specification.

7. DPS : NPB : KAPP : TPT : 243 due on 1.1.87 (Rs. 250)
Design, manufactue, assembly, inspection, testing, guarantee, packaging and delivery of bellows sealed globe valves of various types in sizeable quantity required for Kakrapar Atomic Project conforming to purchaser's tender specifications. Pressure rating varies from 10 bar nominal to 60 bar nominal.

8. DPS : BARC : ECON : 29173 due on 5.1.87 (Rs. 250)
Linear Integrated Circuits qualified to MIL-M-38510 Class B, in various part nos. and different quantities-Qty. Total 8,000 Pcs.

9. DPS : KARP : TPT : 238 due on 7.1.87 (Rs. 250)
Design, material supply, fabrication, assemblies, shop inspection supply, transportation, site installation and testing of M.S. filter retainer frame modules conforming to purchaser's tender specifications and drawings required for KARP Project at Kalpakkam-Qty. 175 Nos. Size of HEPA : 610 x 610 x 305mm. with gasket HEPA. Size of Prefilter varies from 610 x 610 x 50mm to 610 x 610 x 305mm. Axial thrust on Bank varies from 150 Kg/Sq. Mtr to 200 Kg/Sq. Mtrs.

10. DPS : NPB : KAPP : TPT : 244 due on 8.1.87 (Rs. 250)
Design, manufacture, assembly, inspection, testing and delivery of pneumatically operated globe type control valves required for Kakrapar Atomic Power Project conforming to purchaser's tender specifications-Qty. 36 Nos. Maximum pressure of the fluid : 69.24 Kg/Sq. Cm. Normal flow of the fluid : 4 84 Kg/Sq. Cm.

11 DPS : BARC : EEQ : 6414 due on 12.1.87 (Rs. 75)
Energy storage capacitors metal case low inductance single centrally located bushing. Life-DC, 2000 Hours, pulsed 50000 shots, as per tender specification for BARC, Trombay, Bombay-Qty. 35 Nos.

12. DPS : IGCAR : TPT : 245 due on 12.1.87 (Rs. 250)
Design, supply, fabrication, transportation, installation, testing, commissioning and balancing of air conditioning and ventillation system for RML Phase II conforming to purchaser's tender specifications and drawings required for Indira Gandhi Centre for Atomic Research at Kalpakkam. Fouling factor not to exceed 0.011 sq. ft/HR/of/BTU, in chiller and condenser. Operating Conditions : 1. Chilled water flow : 240 USGPM. 2. Condenser water flow : 320 USGPM.

13. DPS : AMD : CAP : 936 due on 14.1.87 (Rs. 50)
Drilling accessories such as NXM/BXM core barrel outer tubes-as per purchaser's specification. Qty. 250 Nos.

14. DPS : AMD : CAP : 931 due on 15.1.87 (Rs. 250)
Drilling accessories such as HX/NX/BX casing tubes with coupling as per purchaser's specification-Qty. 1900 Nos.

15. DPS : KARP : TPT : 246 due on 16.1.87 (Rs. 250)
Design, manufacture, inspection, testing, supply, packing, delivery at site, supervision of installation and commissioning of 88 Nos. of high efficiency isolation dampers required for KARP Project at Kalpakkam.

Tender documents at the rates mentioned above and general conditions of contracts priced Re. 0.50p. each for item No. 2, 3, 6, 8, 13 & 14 can be obtained from Accounts Officer, Department of Atomic Energy, Directorate of Purchase and Stores, either at Public Relation Cell, Sector Market (East Zone), Opp. Kamet Building, Anushakti Nagar, Bombay-400094 or at Local Purchase Section, Directorate of Purchase & Stores, Department of Atomic Energy, 1207, Veer Savarkar Marg, (Cadell Road), Prabhadevi, Bombay-400025 between 11 a.m. & 3.30 p.m. for Sl. No. 1, 4, 5, 7, 9, 10, 11, 12 & 15 and between 11 a.m. & 3 p.m. for Sl. No. 2 & 3 and between 10.30 a.m. & 3.30 p.m. for Sl. No. 6, 13, 14 and between 10 a.m. and 1 p.m. for Sl. No. 8 on all working days. Postal request should be accompanied by a money order towards the prescribed cost of tender documents to Account Officer at the Public Relation Cell. Import Licences for item No 2, 3, 6, 8, 11, 13 & 14 will be provided if the items are not available indigenously. The tenders will be received upto 11.30 a.m. on the scheduled dates. Right to accept or reject the lowest or any tender in part or full without assigning any reason is reserved

davp 645(311)86

ELGI TREAD
LICENCE OLIVER USA

ఎల్‌జి టైర్ & ట్రెడ్ లిమిటెడ్

[illegible]

ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకము-సవరణ.

ఎల్. జి. టైర్ & ట్రెడ్ లిమిటెడ్ వారిచే ఫిక్స్‌డ్‌డిపాజిట్ పథకము గూర్చి ఆంధ్రపత్రిక తేదీ 1-10-86న ప్రకటించిన ప్రకటనలో స్కీము 'బ' డిపాజిట్ పట్టీ క్రింద 3 సం.ల కాలపరిమితికి చెల్లించిన డిపాజిటు మొత్తం రు. 1000 లు ఫలితంగా పైనుపుడు తీసి చెల్లించే మొత్తం [పన్ను మినహాయింపుపు లోబడి] రు. 1500 కు బదులు రు. 1560 లుగా సవరించి చదువుకొనగలరు.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు: 1938–1972.

ఒరులేయవి యొనరించిన సరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

శ్రీ విశ్వావసు నామ సం. కార్తీకమాస బ. ఏకాదశి. 28-11-1986 శుక్రవారం

మిజోరం సమస్య మొదటికి వస్తుందా?

—*—

మిజోరంలో శ్రీ లాల్‌డెంగా నాయకత్వాన నాలుగు మాసాలక్రితం ఏర్పడిన మిజో నేషనల్‌ఫ్రంట్–కాంగ్రెసు (ఐ) మిశ్రమమండలిలో ముసలం పుట్టింది. ముఖ్యమంత్రితో తమకు వచ్చిన అభిప్రాయభేదాల దృష్ట్యా తమ పదవికి రాజీనామా ఇచ్చేందుకు అనుమతించవలసిందని ఉప ముఖ్యమంత్రి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు అయిన శ్రీ లల్తన్‌హౌలా కాంగ్రెసు(ఐ) అధిష్ఠానవర్గాన్ని కోరినట్లు వార్తలు వెలువడ్డాయి. శ్రీ లాల్‌డెంగా నాయకత్వాన దాదాపు రెండు దశాబ్దాలపాటు విద్రోహ చర్యలకు పాల్పడిన మిజో తిరుగుబాటుదారులు కేంద్రప్రభుత్వంతో ఒక వప్పందానికి వచ్చిన దరిమిలా ఆగస్టు మాసంలో తొమ్మిదిమంది సభ్యులతో ఈ మిశ్రమ మంత్రిమండలి అధికారంలోకి వచ్చింది. వప్పందాన్ని అనుసరించి 1987 ఫిబ్రవరిలో శాసనసభకు ఎన్నికలు జరుగవలసి ఉన్నాయి. తొందరపడి రాజీనామా చెయ్యకుండా ఆ ఎన్నికలు పూర్తయ్యేవరకు పదవిలో కొనసాగవలసిందని శ్రీ లల్తన్‌హౌలాకు ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ, ఇతర కేంద్రనాయకులు సలహా ఇచ్చారుట.

శ్రీ లల్తన్‌హౌలా ఒకప్పుడు శ్రీ లాల్‌డెంగాకి సన్నిహిత సహచరుడే అయినప్పటికీ, ఆ తరువాత ఆయనతో తెగతెంపులు చేసుకుని కాంగ్రెసు (ఐ)లో చేరారు. 1984 ఏప్రిల్‌లో జరిగిన శాసనసభ ఎన్నికలలో శ్రీ లల్తన్‌హౌలా నాయకత్వంలో కాంగ్రెసు (ఐ) పార్టీ ప్రప్రథమంగా ఘనవిజయం సాధించింది. శ్రీ లల్తన్‌హౌలా ముఖ్యమంత్రి అయ్యారు. మిజో తిరుగుబాటు దారులను విద్రోహపంథా నుంచి తప్పించి భారతీయ జీవనస్రవంతిలో కలిపేందుకు కేంద్రం శ్రీ లాల్‌డెంగాతో వప్పందం కుదుర్చుకున్న అనంతరం పార్టీ అధిష్ఠాన వర్గం సలహా మేరకు ఆయన తమ పదవికి రాజీనామా చేసి మిశ్రమ మంత్రిమండలి పదవీ స్వీకారానికి అవకాశం కల్పించారు.

శ్రీ లాల్‌డెంగా తాను అన్నమాటకు కట్టుబడిఉండే వ్యక్తిగా పేరుమోసినవారు కారుకాబట్టి కేంద్రంతో కుదుర్చుకున్న వప్పందం సజావుగా అమలు అవుతుందని నమ్మలేము. చెక్మా తెగవారికోసం కల్పించబడిన స్వయంనిర్ణయ ప్రతిపత్తిగల జిల్లామండలిని రద్దుచెయ్యాలనీ, మణిపూర్, త్రిపుర, అస్సాంలలో మిజోలు నివసించే ప్రాంతాలను కూడా ప్రస్తుత మిజోరంలో విలీనంచేసి విశాల మిజోరంను ఏర్పాటు చెయ్యాలనీ శ్రీలాల్‌డెంగా కోరగా కేంద్రప్రభుత్వం ఆ కోరికలను త్రోసిపుచ్చింది. అయినప్పటికీ ఆయన ఆ కోరికలను వదలుకోలేదనటానికి, ముఖ్యమంత్రి అయిన తరువాత చేసిన ప్రసంగాలే నిదర్శనం. నేరాలుచేసి జైలుశిక్ష అనుభవిస్తున్న విద్రోహులను క్షమించి విడిచిపెట్టాలని శ్రీ లాల్‌డెంగా చేసిన సూచనను కూడా కేంద్రం ఆమోదించలేదు. కనుకనే మిజో నేషనల్‌ఫ్రంట్–కాంగ్రెసు (ఐ) మిశ్రమ మంత్రిమండలిలో భాగస్వామి పక్షాలుగా ఉన్నప్పటికీ ఉభయ వర్గాలవారి మధ్య సఖ్యత లోపించటంలో ఆశ్చర్యంలేదు. కాంగ్రెసు (ఐ) మద్దతుదారులను బెదిరించి, భయపెట్టి తమవైపు తిప్పుకోవాలని మిజో నేషనల్ ఫ్రంట్ ప్రయత్నిస్తున్నదని శ్రీ లల్తన్‌హౌలా ఆరోపించారు శ్రీ లాల్‌డెంగా ఈ ఆరోపణను త్రోసిపుచ్చారు. కాంగ్రెసు మద్దతుదారులు తమకుతామైవచ్చి మిజో నేషనల్‌ఫ్రంట్‌తో చేరుతున్నారని తెలిపారు గాని, ఆయన మాటని నమ్మేవారు తక్కువ.

ఈ నాలుగుమాసాలలో మిజో నేషనల్‌ఫ్రంట్‌తో కలిగిన అనుభవం దృష్ట్యా ఫిబ్రవరి ఎన్నికలలో కాంగ్రెసు (ఐ) ఆ పార్టీతో ఎలాంటిపొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే పోటీచేసి ఘనవిజయం సాధించగలదని లల్తన్‌హౌలా విశ్వసిస్తున్నారు. ఆయన ఆశిస్తున్నట్లు కాంగ్రెసు (ఐ) పార్టీ విజయం సాధించి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసినా శ్రీ లాల్‌డెంగా, ఆయన అనుచరులు దానిని కొనసాగనిస్తారా? అప్పుడు కథ అడ్డంతిరిగి, శ్రీ లాల్‌డెంగా మళ్లీ అపసరణవాదాన్ని లేవదీస్తారా? ఈ ప్రశ్నలకు ఇప్పుడు సమాధానం చెప్పటం కష్టమే అయినా, ప్రస్తుత పరిస్థితి ఆశాజనకంగా లేదనిమాత్రం అంగీకరించక తప్పదు.

ఎరువుల ధరలు తగ్గించవచ్చు

గత ఏడాదిగా ప్రపంచమంతటా రసాయనరకపు ఎరువుల ధరలు విపరీతంగా పడిపోసున్నాయి. గడచిన జూన్‌లో అంతమైన పన్నెండు మాసాలలో యూరియా ధర టన్నుకి 135 డాలర్లనుండి 80 డాలర్లకు పడిపోయింది. అమ్మోనియం సల్ఫేట్ టన్ను 70 డాలర్లుండేదల్లా 30 డాలర్లకు దిగజారింది. గల్ఫ్, యూరప్, ఆఫ్రికా, అమెరికా దేశాలు తమ ఎరువులను ఏ ధరకైనా సరే దిగుమతి చేసుకునేవాడు లేక తల్లడిల్లి పోతున్నాడు. ఆర్జెంటీనా, హంగరీ, మెక్సికో రైతులకన్నా నాలుగురెట్లు హెచ్చు ధరకిగాని, మన రైతుకి ఎరువు దొరకటం లేదు. ఈజిప్టు, పాకిస్తాన్, చెకోస్లోవేకియా రైతులు మన రైతు చెల్లించే సగం ధరకూడా చెల్లించకుండానే ఎరువులను ఇరీదు చెయ్యగలుగుతున్నారు. అదే పోండ్ రైతుకి మన ఖరీదే మనవ పంటకే ఎరువులందుతున్నాయి. అయినా సరే గత జనవరి 30వ తేదీన 46 శాతం ముందే యూరియా ధరను టన్నుకి రూ. 2150 నుండి రూ. 2350కి పెంచింది, దొరకనం అదే మరికి 21శాతం అమ్మోనియా టన్నుకి సల్ఫేట్ ధరను టన్నుకి రూ. 2150 నుండి రూ. 2350కి హెచ్చించింది. ఆ దామాషానే మొత్తం 26 రకాల రసాయన ఎరువుల ధరలు పదిశాతం పెరిగాయి. మన రైతు ఒక కిలో నత్రజని కొనాలంటే నాలుగు కిలోల ధాన్యం అమ్మితేగాని సరిపోదు. అదే జపాను రైతుకయితే అరకిలో ధాన్యానికే వస్తుంది- ఈజిప్టు రైతుకి కిలోన్నర, కొరియా రైతుకి 0.6కిలోలు, పాకిస్తాన్ రైతుకి రెండు కిలోలు, ఫ్రాన్స్ రైతుకి కిలోన్నర ధాన్యం అమ్మితే కిలో నత్రజని ఎరువు రూపంలో వస్తుంది, ఎందుకిలా జరుగుతున్నది? భారత దేశంలో పుట్టాడు గనుక మనరైతు తంరాత ఈ విధంగా తగలబడింది, పరాయి దేశాలలో పుట్టాడు గనుక ఆ రైతుల అదృష్టం ఆరకంగా నున్నదని సమాధానం చెప్పుకుని సరిపెట్టుకోవాలా?

మన దేశంలో 64 శాతం రసాయనరకపు ఎరువులు ప్రభుత్వ రంగంలోగాని, సహకార రంగంలోగాని ఉత్పత్తవుతున్నాయి. ప్రైవేటు రంగంలో తయారయ్యేది కేవలం 36 శాతం మాత్రమే. కొత్తదిల్లీ నూతన వాడ వర్తమాన ఆర్థిక సంవత్సరంలో ఎరువులపై రూ. 1950కోట్లు సబ్సిడీ ఇస్తున్నది. సగటున ప్రతి ఒక్కటన్న యూరియాపై రూ. 950 సబ్సిడీ అందుతూన్నది- అదిహూడా లేకపోతే 46శాతం యూరియా టన్ను రూ. 3300 అమ్మవలసి వచ్చేదన్న మాట. గత పద్నాలుగు సంవత్సరాలలో ఎరువుల ధరలు దాదాపు 500 శాతం పెరిగాయి, మనదేశంలో ఇది మనదేశంలోనైనా నయితే, ఎంతటి అందోళనకు తావిచ్చేదీ ఎన్ని ప్రభుత్వాలు పడిపోయేవో?

కేంద్రప్రభుత్వం వారిచ్చే సబ్సిడీ కూడా కేవలం ఎరువుల ఉత్పత్తిచేసే పారిశ్రామిక పెత్తందారు లాభించేందుకే ఉపకరిస్తూన్నది. దేశంలో తయారైన ఎరువులన్నీ ఏరినవాడు కొంటాడు. న్యాయమైన ఉత్పత్తి వ్యయాన్ని లెక్కగట్టి దానిపై 12శాతం లాభమిస్తారు. ఎరువుల కర్మాగారం వారికి. ప్రభుత్వంవారే దేశంలోని రైతులందరికీ ఒకే ధరకు ఎరువులందిస్తారు. దీనిలో పెక్కు కుంభకోణాలు. కొనడంలో, అమ్మడంలో, నిలవచేయడంలో, రవాణాలో, అన్నింటా అగమ్యగోచరే. ఎరువుల కర్మాగారాలవాడు చేయవలసిందల్లా విచ్చలవిడిగా వాడు వెచ్చించిన దానికి లెక్కలు. వ్రాసుకొనడం మాత్రమే దానిమీద ఎటూ పన్నెండు శాతం లాభం కలిపి దొరకనం వారిచ్చుకొంటాడు గనుక; ఇబ్బంది లేదు.

1981-82లో ఇఫ్‌కో ఎరువుల కంపెనీ 41.96 కోట్ల డాలర్ల విలువైన ఎరువులను ఉత్పత్తిచేసింది. 10.7 లక్షల డాలర్ల సబ్సిడీ నందుకొన్నది. 1982-83లో 41.87 కోట్ల డాలర్ల ఖరీదుచేసే ఎరువులు ఉత్పత్తిచేయగా 4.48కోట్ల డాలర్ల సబ్సిడీ అందింది. అంటే ఎరువుల ఉత్పత్తి పడిపోయింది. రూపాయి లక్షల డాలర్లదేముంది. ఒకవేళ 4.4 కోట్ల డాలర్ల సబ్సిడీ అనుకోగా అందింది, అదే సంవత్సరం కేంద్రంలో రసాయనాలు, ఎరువుల శాఖా మంత్రిగా నున్న శ్రీ చవంత పాటిల్ 55 లక్షల డాలర్ల విలువగల చెక్కునను అందజేసింది ఇఫ్‌కో కంపెనీ దీనినిబట్టి మనకున్నట్టి పదేదైనాయం దుర్దేశంసబ్జ సబ్సిడీవారి కందకుండా, ఇతరేతర మార్గాలుగుండా వయనిస్తున్నదని 1973-80 మధ్య పెట్రోలుధరలు పెరిగాయనే నెపంతో ఎరువులధరలు 150శాతం పెంచారు. 1980-84 మధ్య పెట్రోలుధరలు తగ్గాయి. అయినా ఉత్పత్తి వ్యయం పెరిగిందనే మిషతో, ఎరువులపై సబ్సిడీ 529 శాతం పెంచడం జరిగింది. ఈ సబ్సిడీనే గనుక లేకపోతే దేశంలోగల ఎరువుల కర్మాగారాన్నీ మూతపడి పుంచేవేనా ప్రపంచ మంతటా తయారవుతూన్న రేటుకు మన దేశంలో ఎరువులెందుకు తయారుకావు? మన దేశపు ఎరువుల కంపెనీలవారి అవినీతికి, అసమర్థతకు రైతులు మూల్యం చెల్లించాలా? ఇదెక్కడి న్యాయం?

1984 నవంబర్‌లో 16 లేదా డాలర్లమ్మిన హిందుస్తాన్ కంప్యూటర్ 1985 ఫిబ్రవరికి 8లేదా డాలర్లకి కూనేవాడే లేకుండా పోయాడు. ప్రధానిగా రాజీవ్‌గాంధీ పెత్తనానికి రావడంలో, కష్టమ్స్ సుంకం 80 శాతం నుండి 5శాతానికి తగ్గించాడు. అంతేగాక కంప్యూటర్లను తయారు చేయడానికి కొత్తగా లైసెన్సులిచ్చాడు ఉదారంగా ఇదే సూత్రాన్ని ఎరువుల విషయంలోకూడా అన్వయింపవచ్చు. జాతి జనాధారా 72 శాతం వ్యవసాయాన్ని నమ్ముకొని బ్రతుకుతున్నాడు. వారి ప్రయోజనం సన్నింటినీ, ఓ పందమంది ఎరువుల కంపెనీలవారి కోసం బలిపెట్టడం ధర్మంకాదు. ఎరువులపై ఏరినవారిచ్చే సబ్సిడీని కంపెనీవారికగాక, నేరుగా రైతులకిచ్చే పద్ధతి ప్రవేశపెడితే సరిపోతే. దీని వల్ల ప్రయోజనముండదు. ఎరువులపై అన్నిరకాల సన్నులను రద్దుగావించి, అమ్మకాలపై లాభాలు గడిస్తాడనే అలోచనలు మానుకోండి సబ్సిడీ లేకుండానే దేశంలో ఎరువుల ధరలు ప్రస్తుతమున్న దానికంటే సగానికి సగం తగ్గిపోతాయి. గత సంవత్సరం రూ. 1100కోట్లు చెల్లించి విదేశాలనుండి ఎరువులను దిగుమతిచేశాం. ప్రస్తుత సంవత్సరం దేశీయ ఎరువుల కర్మాగారాలలో నిలవలు పేరుకుపోయాయని దిగుమతులను రూ. 600కోట్లకు పరిమితి చేసుకొంటున్నాం. ఇంతజేసినా పాపం మన ఎరువుల కర్మాగారాలకి గత సంవత్సరం రూ. 200 కోట్లు నష్టం వాటిల్లిందట. అందుకని కొత్తగా కేంద్రంలో ఎరువుల మంత్రయిన శ్రీ అర్. ప్రభు అందోళన చెందుతున్నాడు. ప్రపంచంలో హెక్టారుకి సగటున 85కిలోల ఎరువు వాడబడుతూన్నది. ఈజిప్ట్‌లో 360 కిలోలు, చైనాలో 180 కిలోలు. జపాన్‌లో 437కిలోలు, బెల్జియంలో 547 కిలోలు, న్యూజిలాండ్‌లో 1147 కిలోలు వినియోగిస్తూండగా, మన దేశంలో మాత్రం హెక్టారుకు సగటున 394కిలోలు వాడుతున్నాం. పొరుగునున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో కూడా 60 కిలోల వరకూ రసాయనిక ఎరువు వేస్తున్నారు హెక్టారుకు సగటు జాతిని, జనాన్ని 20వ శతాబ్దినికి 21వ శతాబ్దిలోనికి లాక్కెళతాననే రాజీవ్‌గాంధీ అయన మంత్రివర్గ సహచరులు తదనుగుణంగా ఆలోచించి, మన రైతాంగానికి కూడా ప్రపంచంలోని వివిధదేశాల రైతులు కందే ధరకు ఎరువులనందిస్తే జాతియోత్పత్తి పెరుగుతుంది. పై శతాబ్దికి జాతి వయసు సుకరమవుతుంది. అంతేగాని ఎరువుల కంపెనీలవారికి నష్టాలొచ్చి నాయిగనుక దాన్ని రైతాంగం నెత్తిన వేయడం అభిలషణీయంకాదు.

డాక్టర్ యలమంచిలి శివాజీ

నాటెలిఫోన్ గతిఇంతేనా?

అయ్యా, నా పేరు సుబ్బారావ్-అందరూ గీతా సుబ్బారావ్ అంటారు. నా ఫోన్ నెం. 77408. విజయవాడ గాంధీ నగరంలో గత 20ఏళ్లగా వుంటున్నాను. గత 2 నెలలుగా నా ఫోన్ 2 రోజులు పనిచేసి 20 రోజులు చచ్చిపోతోంది! కంప్లయింట్ చేస్తూనే వున్నాను. ఇదిగో.. అదిగో.. అంటున్నాడు. 4-11-86 న కంప్లయింట్ నెంబర్ అడిగి తీసుకొన్నాను 959. అన్నాడు. రోజూ అదే నెంబరు సరి పోతుంది అంటున్నాడు.

కానీ ఎవరూ రాలేదు! రోగడ కూడ 13 రోజులు వరకూ ఎవరూ రాలేదు. 14వ రోజున వచ్చి బాగుచేసి వెళ్లాడు. ఎమిటయ్యా కారణం అంటే 15 రోజులు ఫోన్ బాగులేకపోతే బిల్లు రాయితీ లభిస్తుంది కాబట్టి వచ్చి బాగుచేస్తాడుట! అది విజయోకాదో నాకు తేలీదు కాని...నెలనెలా ఇలా పనిచెయ్యని ఫోన్‌తో నేను వచ్చిపోతున్నాను. అధికారులు నా మీద అలకింద ప్రార్థిస్తున్నాను. పేరేదారిలేక పత్రికా ముఖంగా తెలియ చేస్తున్నాను. నేను టెలిఫోన్ డిపార్టుమెంటు మీదకాని ఎప్పుడు కార్టూనూ చెయ్యనని హామీఇస్తున్నాను. విజయవాడలో నా లాంటి అభాగ్యులు ఎందరున్నారో తెలీదు కానీ నా బాధ మీముందు వుంచుకొన్నాను. మీ దయ.

సుబ్బారావ్, కార్టూనిస్టు, 26-9-11, గాంధీనగరం, విజయవాడ-3

అభినందన

అయ్యా, బహుముఖ ప్రజ్ఞాశాలి, స్నేహశీలి, విగర్వి అయిన శ్రీ భమిడిపాటి కృష్ణమోహన్‌ని సాక్ సెంట్రల్ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్‌గా నియమించడం హర్షదాయకం.

ప్రజ్ఞా పాటవం కలిగి, నీతి నిజాయితీకు ప్రతీకగా నిలువగల సామర్థ్యము ఉన్న కృష్ణమోహన్ అభినందనీయులు.

ఎన్. వీ. సుబ్బారావు, అధ్యక్షులు, కొప్పూరు (ప. గో.).

లేఖలు

సమ్మె కొన్ని సందేహాలు

అయ్యా, ఈనెల 5వ తేదీనుండి రాష్ట్రవ్యాపితంగా ప్రభుత్వ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. అయిదురోజులు గడిచినా సమ్మె పరిష్కారానికిగాని, చర్చలుగాని జరుగు అవకాశాలు కనపడటంలేదు.

ఇక ఉభయపక్షాల ప్రకటనలు చూస్తున్న నాలాంటివారికి దిగువ సందేహాలు కల్గుతున్నాయి.

1. మనరాష్ట్రంలో ప్రభుత్వ వివిధ శాఖలలో ఎంతమంది ఉద్యోగులు వున్నారో ఖచ్చితమైన లెక్కలులేవా? ప్రభుత్వంవారు 6,90,000 ఉన్నారంటే ఉద్యోగుల సంఘాలవారు 5,64,000మందే వున్నారంటున్నారు. ఇద్దరి లెక్కలలో దాదాపు 1,26,000తేడా ఉండటం చాలా ఆశ్చర్యంగా ఉంది.

2. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంవత్సరానికి రు. 1,400/- కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారని ప్రభుత్వం వారంటున్నారు. అయితే, మా జీత భత్యాలక్రింద సంవత్సరానికి రు. 576కోట్లు మాత్రమే అవుతుందని ఉద్యోగసంఘం వారంటున్నారు. ఇంత వ్యత్యాసం ఎందుకున్నట్లు? దీనికి వివరణలు ఏమిటి?

3. చేతన నిర్ణాయక సంఘం వారి సిఫార్సులు అమలు జరపటానికి రు. 133 కోట్లు అవుతాయి. అయినా, ఉద్యోగుల కోర్కెలు తీర్చటానికి అదనంగా రు. 22 కోట్ల రూపాయలు యివ్వటానికి నిర్ణయించారని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. అనగా మొత్తం రు. 155 కోట్లు భరించటానికి అంగీకరించినట్లు చెబుతున్నారు ఉద్యోగ సంఘం వారు వారి 15 డిమాండ్లు అమోదించి అమలు జరిపినా, రు. 154 కోట్లు చాలునంటున్నారు. ప్రభుత్వం రు. 155 కోట్లు అదనంగా ఇచ్చు పెట్టడానికి అంగీకరించితే, ఉద్యోగుల సంఘాలవారు రు. 154 కోట్లతో అన్ని కోర్కెలు తీరతాయంటే యింకా తగాదా ఎక్కడో అర్థం కావటం లేదు.

మరి యిచ్చేవాడు, పుచ్చుకునే వారికి రు. 155 కోట్లు పరిపోతే యింకాపమ్మె ఎందుకో, ఎందుకు ఒప్పందం కుదరటంలేదో సాధారణ పౌరునికి అర్థం కాని సమస్య.

టి. వెంకటేశ్వరరావు, మొదటి మేయరు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ.

విస్మయం

అయ్యా, ఎన్జీవోల సమ్మె ప్రారంభమై పది రోజులు దాటినా ప్రభుత్వం పోరాటసమితి నాయకులను చర్చలకు పిలవక పోవడం విచారకరం. ఈ విషయంలో ప్రభుత్వ మొండి వైఖరి కూడా ఎన్జీవోల సమ్మె ఉధృతికి దోహదం చేస్తున్నది. ఒకప్పుడు ఉద్యోగులు–ప్రభుత్వం ఒక కుటుంబం వంటివని ప్రకటించిన శ్రీ ఎన్.టి.ఆర్ ఇప్పుడు "సమ్మె" ప్రజా జీవితంపై ఎలాంటి ప్రభావం చూపడంలేదని, ప్రభుత్వయంత్రాంగం అంతా సవ్యంగానే పనిచేస్తోందని ప్రకటనలిస్తున్న తీరు ఒకింత విస్మయం కల్గిస్తున్నది. ఎందుకంటే పారిశుద్ధ్య పనికిరాని దగ్గర్నుండీ, ఇతర అన్ని శాఖల స్థితి అధ్వాన్నంగా వుందని ప్రజాలేఖ తీవ్ర ఇబ్బందులు నెదుర్కొంటున్నారని పత్రికలు ఘోషిస్తున్నాయి. ఉభయులూ పట్టువదలక పోరు వీధైనంత త్వరగా ఒక ఒప్పందం కుదుర్చుకొని ప్రజలకు ఏర్పడ్డ అసౌకర్యాన్ని తొలగించ ప్రార్థన.

కమలీహాసన్ మజూమ్, శ్రీ సూర్యనారాయణ, పరాఫ్ ఇఖాదు, తెనాలి.

సంప్రదింపులు జరగాలి

అయ్యా, ప్రభుత్వానికి ప్రభుత్వోద్యోగులు చుక్కాని వంటివారు. కేంద్ర ప్రభుత్వోద్యోగస్థుల కంటే ఎక్కువ జీతభత్యాలు కావలంటున్నారా? ఎక్కువ పారితోషికాలు కావాలంటున్నారా? మరుచేయనంటున్నారా? లేదు. సంప్రదింపులకు యిరుపక్షాలు అంగీకరిస్తున్నా అవి... ఎప్పుడు?

బలవంతుడు బలహీనునుకు న్యాయం చేయాలి. అలాగే 6 కోట్ల ఆంధ్రుల అధినేత 6 లక్షల ప్రభుత్వోద్యోగుల ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించాలని కోరుకొంటున్నాడు. సంప్రదింపుల పద్యవసానం ప్రజల ముందుంచటం ప్రభుత్వ కర్తవ్యం. ప్రభుత్వోద్యోగులు సమ్మెలకు దిగకుండా న్యాయబద్ధమైన శాశ్వత పరిష్కార మార్గాలు అలోచించ వలసిన సమయం రాలేదా?

పావులూరి కోటేశ్వరరావు జూ. ఏ. ఎ. ఇం., సం. రా. కార్యాలయం, మచిలీపట్నం.

ప్రాణమా? ప్రయాణమా?

అయ్యా, రోడ్డు ప్రమాదాలు క్రమక్రమంగా పెరిగిపోయి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయి, ఇటీవల వరదలవల్ల రాష్ట్రంలో రోడ్లు ఎంతహీన స్థితిలో ఉన్నాయోచెప్పనవసరంలేదు. ఆర్. టి. సి. అధికారులు తమబస్‌లు ప్రయాణించే రోడ్డు సర్వే జరిపి ప్రమాదానికి అవకాశమున్న ఇరుకురోడ్లు, కాలువ గట్టురోడ్లు మొ॥ రోడ్లలో బస్‌లు రద్దు చేయ మనవి. రోడ్లు సరిగాలేని మార్గంలో ప్రయాణించి బస్‌లను, ప్రాణాలను నష్టపోవడం కన్నా ప్రయాణాలు రద్దు చేయడం క్షేమం తెలివైన పనికాదా.

బి.వి.యస్. నరసింహారావు, లేలంగి

ఉత్తరకాండ

–యామిజాల పద్మనాభస్వామి

సర్గ = 24

తేనాసౌ నిహతస్సంఖ్యే మయాభర్తా తవస్వసః
అస్మిన్ కాలే రణ యత్రాప్తం తత్కథిష్యామి తేహితమ్ 35

నా యుద్ధం విచ్చి అదేశంవల్ల నీ మగనిని గుర్తించలేక అలా చేశాను. ఇక విచారించి ప్రయోజనం లేదు. నీకు యిక చెయ్యవలసే మేలు చేస్తాను.

ధ్రాతురైశ్వర్య యుక్తస్య ఖరస్య వస పార్శ్వతః
చతుర్దశానాం ధ్రాతాతే సహస్రాణాం భవిష్యతి 36

ప్రభుః ప్రయాణే దానేచ రాక్షసానాం మహాబలః
తత్ర మాత్యవ్యవేయస్తే ధ్రాతాయం వై ఖరః ప్రభుః 37

పద్నాలుగు వేలమంది రాక్షసులకు ప్రభువు. దానానికి-అంటే ఏది అడిగితే అది చెంటనే యివ్వడానికి తగిన నిధి సంపదా సమృద్ధిగా ఉన్నవాడు. మన తల్లి తోబుట్టువు కొడుకు ఖరుడు. వాడి సంరక్షణలో ఉండు.

భవిష్యతి ఉపాదేశం సదా చర్వన్నిశాచరః
శ్రేష్ఠం గచ్ఛత్వయం వీరో దండకాన్పరిపాలయన్ 38

నీకు అన్న– నీవాడు విన్నంతనే చేస్తాడు. దండకారణ్య సంరక్షకుడుగా ఉంటాడు. నా ప్రతినిధిగా–

(సశేషం)





(గత సంచిక తరువాయి)

24 ఇంటి... బాంధవ్యాలు మనవాడెప్పుడు కోరుకుంటాడు కనుక– అవసరం– ఎప్పుడైతే ఇల్లు నరకమూ, ఇల్లాలు మరకటమూ అయిందో అప్పుడే అలవిందను చూడబడుతున్నాడు– "శాంతి"కోసం: అగ్నిసాక్షిగా పెళ్లాడిన అల్లాంటి ఇల్లాలు(దే)ని సుఖాలను అలవింద అసంతృప్తిగానూ అద్భుతంగానూ అతని కళ్ళిస్తూంది నెలకి కొన్ని వందలకోసం. నిజంగా అతని జీవితం– అలవిందే. అతనాయన అంతగా చుడబడి ఉన్నాడు. ఆమెకూడా అతన్ని దేనికీ– విదలికి– డబ్బుకికూడా వీడిందట. ఇన్నాళ్ళకి– నోదువిడచి– ఆమె అడిగిన ఏకైక ఉపకారం ఇదే.

మనకు విధుర్చుమంది ధర్మరాజుకి. అలవిందకు దక్కేదేనా ఆమె అందించిన జీవితానికి– ఋణం ఫీరదు. అతర్క అతర్క (అడగక అడగక) అడిగిన ఆమెను–

అమ్యో!... సరిగా యివాళ అడిగిందేమిటి, తనను యిచ్చపరోసడేస్తూ!

ఆమెకు తెలియదు– తన నీతి వ్రతం గురించి. అమాటకొస్తే తన– యీ వ్రతం గురించి– ఎవరికీ తెలియదు– తనకి తప్ప.

"ఏమిటి మౌనందాల్చావు?" హెచ్చరించింది అలవింద.

"ఏమీలేదు."

"నువుంటికి... ఈ ఉద్యోగం– చాలా అవసరం."

"రేపోజుల్లో ఉద్యోగం ఎవరికవసరం కాదు?"

"నేను... నిజంగా చెబుతున్నాను. నేనెటువంటిదానో మీకు బాగాతెలుసు. నేను చెప్పకోనక్కరలేదు. వడ్డించేవాడు మనవాడుకదా అని అడగడంకాదు. న్యాయంగానే నువుతికి ఉద్యోగం అత్యవసరం."

"అర్థంతలుండి... నిజంగా అవసరమైతే– న్యాయంగానే అమెకుపస్తుంది ఉద్యోగం. ఎవరూ ఏమీ చెప్పనక్కరలేదు."

"అ!" తెల్లబోయిందవలింద. "ఏమిటి మీ మాటలు? మీరేవా యిలా మాట్లాడుతున్నది? నేను... నేనండీ... అలవిందను..."

"... ... ..."

"నేను మీకు గతం గుర్తుచేయడం– నీవమే కొనుంది. అసహ్యంగానే ఉంటుంది. సుమతికి– నేను వాగ్దానంచేశాను. ఆమె నామీద ఎన్నో ఆశలు పెట్టుకుంది. మీ కంపెనీలో ఉద్యోగం కనుక లంచ మివ్వజాలనీ– నేను చూస్తానని ఆమెకు నమ్మకంగా చెప్పాను."

"అందుకు నేను ధన్యుణ్ణైనాను." కర్తవ్యం– కఠినత్వం తెచ్చుకుంటతని కంఠం రో.

ఆమె నిర్జాంతపోయినట్లే ఉంది. "నా బాధ్యత– కొంతవరకూ అయినా మీదికాదూ! నా వాగ్దానం నెరవేరేలా చూడడం– కొంతయినా మీపంచుకాదూ?"

"... ... ..."

అతని మౌనానికర్థం తెలిసిపోయింది కాబోలు... ఆమె గుండెలు ఒక్కసారి మండిపోయాయి. "నేను– ప్రత్యుపకారంగా కోరడంలేదు. కాని... ఒక్క విషయం ఆలోచించండి. మనమధ్య అనుబంధం– జ్ఞాపకం చేసుకోండి..." ప్రాధేయపడులోందామె.

అతని కన్నులు ఆర్ద్రమయ్యాయి.

నిజమే. అలవింద– తనకోసం తక్కువదెయ్యలేదు. వీతంతువయినా నీతిగా బతుకుతున్న ఆమె తనకోసం కట్టుదాటింది. అర్ధరాత్రి–వొంటిమీద తెలివితప్పినంత తాగి వెళ్ళిన–అసహ్యించుకోకుండా ఆహ్వానించి సేవలుచేస్తుంది. తీయగా మాట్లాడుతుంది. అన అహాన్ని దెప్పకొట్టడు సరికదా– తనని మరింత ఉత్సాహవంతుణ్ణి సమర్థుణ్ణీ చేసేలా మోరేల్‌బూస్ట్ చేస్తుంది. నిజంగా అలవింద తన అదృష్టం. తన– శారీరక, మానసిక వాంఛతీరుటకు స్వాంతనపరిచి... మనిషిని నిలబెట్టే దైవత్వం ఆమె అదరణను రాగాలే లేకపోతే– అహమూ అయాసమూ జబ్బుబలో పీడింపబడుతూ–తనని పీడించే అర్థాంగి– ఏనాడో తన జీవితాన్నెందుకూ కొరగాకుండా చేసి వాడిలేనిదే.

(ఇంకా ఉంది)

దినఫలం

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం. కార్తీకమాస బ. ఏకాదశి: శుక్రవారం

1986వ సం. నవంబరు 28, శుక్రవారము బ. ఏకాదశి: ప. 9.38
హస్త: ప. 8.34, వర్జ్యం: పా. 4-08 మొదలు 5-39, వరకు.

1986వ సం. నవంబరు 29: శనివారం బ. ద్వాదశి: ఉ. 7.38
త్రయోదశి: తె. 4-59, చిత్ర: ఉ. 7.17, స్వాతి: తె. 5-20, వర్జ్యం ప. 12-26. మొదలు 1-54 వరకు.

28-11-1986 శుక్రవారం శక సం. 1908 – మార్గశిరం –7

మేషం: వ్యాపారంలో లాభపాటిదినం. వ్యవహారాలిత్యా ఉత్తమం. అప్పులు వసూలవుతాయి. సాటివారితో వ్యాపారాలిత్యా మంచి పేరుతెచ్చుకొంటారు.

వృషభం: మాటల్లో, చేతల్లో అతికాగ్రత్తగా సంచరించవలగిన సమయం. ఈ దినం ఏదో అపక లెన్నాడవచ్చు. కొందరకు వ్యర్థ ప్రయాణాలు, స్వల్పాదాయం.

మిథునం: అవిశ్రాంతం నెరవేరుతుంది. రాజకీయవాదులకు, "నిరంగా" ప్రసిద్ధులకు, వ్యాపారస్థులకు ఉత్తమదినం. వృధాకాలయాపన అయ్యే మార్గమున్నది. గమనించాలి.

కర్కాటకం: సహాయం చేయగలమన్నవారు సమయంచూచి తప్పుకొంటారు. అందగలచన్న డబ్బు సమయానికి అందదు. నూతన వ్యక్తుల పరిచయం ఉన్నది.

సింహం: రాజకీయంగా మీకు ఏదైనా జరుగవలసి ఉంటే యత్నించవలసిన దినం, మిత్ర సహాయమున్నది. దినబంధు విరోధ సూచితం. గ్రహించాలి.

కన్య: నాణ్యవిధాల ఉత్తమ దినం. మంచి ఫలితం ఉంటుంది. సాహితీరంగాన మేలున్నది. మీకు, "ఆకాశవాణి" "దూరదర్శను" లందు

మైసూర్‌లో పూర్ణోదయావారి చిత్రం ప్రారంభం !

కళాతపస్వి కె. విశ్వనాథ్ దర్శకత్వంలో చిరంజీవి నాయకుడుగా పూర్ణోదయా సంస్థ నిర్మిస్తున్న 8వ చిత్రం మైసూర్‌లో నవంబరు 12న షూటింగ్‌తో ప్రారంభమైంది. చిరంజీవి అంజనేయ స్వామికి పూజ చేస్తున్న దృశ్యాన్ని మొదటి షాట్‌గా దర్శకులు కె. విశ్వనాథ్ చిత్రీకరించారు. ఏడిదరాజా తొలి క్లాప్ ఇచ్చారు.

నవంబరు 12న ప్రారంభమైన యీ చిత్రం 22 వరకూ జరిగిన షూటింగ్‌తో తొలి షెడ్యూల్‌ని పూర్తి కావించుకుంది. కె. విశ్వనాథ్ దర్శకత్వంలో రూపొందుతున్న యీ చిత్రంలో చిరంజీవి-విజయశాంతి, సుహాసిని, సర్వదమన్ బెనర్జీ, మిత్రో, పల్లిశాస్త్రినారాయణరావు, రావి కొండలరావు, హేమసుందర్, సంయుక్త ప్రధాన పాత్రధారులు, ప్రముఖ నటుడు యం. వి. యస్. హరనాథరావు ఓ ముఖ్య పాత్రను పోషిస్తున్నారు.

డిశంబర్ 11నుంచి 22వరకూ జనవరి 6 నుంచి 20 వరకూ మైసూర్‌లోనే జరగనున్న మరో రెండు షెడ్యూల్స్‌లో చిత్ర నిర్మాణం పూర్తి కానున్న యీ చిత్రానికి సంగీత సారథికానా, కాశీనాథ్ సంధానకర్తగా, డా॥ సి. నా. రె, సీతారామశాస్త్రి గీత రచయితలు. రోర్ సింగ్. జి. జి. కృష్ణా రావు, తార, అడబ్‌సుహర్, నందూరి విజయ్, రాజగోపాల్, జగన్మోహన్ తదితరులు సాంకేతిక వర్గం. నిర్వహణ - అల్లూరి రామారావు; నిర్మాత - సి. హెచ్. రామాంజేరావు దర్శకత్వం - సి. యస్. రావు.

...జగన్

పూర్ణోదయా మూవీ క్రియేషన్స్ ఎనిమిదవ చిత్రం ప్రారంభోత్సవ సందర్భంగా....

సినిమా వార్తలు

ఎడిదరాజా, నిర్మాతలు - రాజారావు కృష్ణ, రాజ్ హరిదాసు, రాజ్ కాజ్జి. నిర్మాత - ఏడిద నాగేశ్వరరావు, కథ... స్క్రీన్‌ప్లే - దర్శకత్వం - కె. విశ్వనాథ్

కొత్త చిత్రానికి సి.యస్. రావ్ దర్శకత్వం

మహారాష్ట్ర రాష్ట్రంలోని ఒక గ్రామంలో తన గత జీవితానికి స్వస్తి చెప్పి తన గ్రామాన్ని- పరిసరాల్ని ప్రగతి పథంలోకి తీసుకువెళ్లడానికి ప్రతి క్షణం శ్రమించిన ఒక వ్యక్తి జీవితం ఆధారంగా "మయూరి, ప్రతిఘటన" వంటి సంచలనాత్మక చిత్రాల్ని అందించిన ఉషాకిరణ్ మూవీస్ సంస్థ ప్రఖ్యాత దర్శకులు సి. యస్. రావు దర్శకత్వంలో చిత్రంనిర్మించే సన్నాహాలుచేస్తున్నారు. జనవరి నుంచి షూటింగ్ ప్రారంభం కానున్న యీ చిత్రానికి గణేష్ పాత్రో సంధానకర్తగా పనిచేయనున్నారు. నిర్వహణ - అల్లూరి రామారావు; నిర్మాత- సి. హెచ్. రామాంజేరావు దర్శకత్వం - సి. యస్. రావు.

...జగన్

గతో తొలి షెడ్యూల్‌ని పూర్తి కావించుకుంది. కె. విశ్వనాథ్ దర్శకత్వంలో రూపొందుతున్న యీ చిత్రంలో చిరంజీవి-విజయశాంతి, సుహాసిని, సర్వదమన్ బెనర్జీ, మిత్రో, పల్లిశాస్త్రినారాయణరావు, రావి కొండలరావు, హేమసుందర్, సంయుక్త ప్రధాన పాత్రధారులు, ప్రముఖ నటుడు యం. వి. యస్. హరనాథరావు ఓ ముఖ్య పాత్రను పోషిస్తున్నారు.

డిశంబర్ 11నుంచి 22వరకూ జనవరి 6 నుంచి 20 వరకూ మైసూర్‌లోనే జరగనున్న మరో రెండు షెడ్యూల్స్‌లో చిత్ర నిర్మాణం పూర్తి కానున్న యీ చిత్రానికి సంగీత సారథికానా, కాశీనాథ్ సంధానకర్తగా, డా॥ సి. నా. రె, సీతారామశాస్త్రి గీత రచయితలు. రోర్ సింగ్. జి. జి. కృష్ణా రావు, తార, అడబ్‌సుహర్, నందూరి విజయ్, రాజగోపాల్, జగన్మోహన్ తదితరులు సాంకేతిక వర్గం. నిర్వహణ-

దూరదర్శనం

లత

అవ్ బిర్ హామ్- ఇది ప్రశ్న లూ జవాబులూ కార్యక్రమం 10-15 నిమిషాలు కార్యక్రమాన్ని గురించి వర్ణిస్తాడు-కైలాస్ త్రివేదీ నీలా త్రివేది ఫ్రష్టాచార్ ఏలిమ్ అనుకుంటాను అని ప్రశ్న- ప్రొడ్యూసర్ చాలా ధైర్యంతో తీశాడు- అని జవాబు, ఢిల్లీ ట్రాన్స్‌పోర్టుకి కిరాయి ఇవ్వాలి. మంత్రాలయ అంటే (రాఘవేంద్ర విలయం) కాదు మంత్రిలు ఉండేది అని మనకి తెలియచేస్తాడు.

వార్తల్లో రవిశంకర్. కుటుంబాన్ని చూపించాడు చాలా బాగుంది. దేశమనే స్వాతిచిప్పలో పెరిగిన ముత్యం రవి శంకర్. శ్రీ ఆర్. కె. నారాయణ్ మాల్ గుడిదేవ్ సీరియల్ - నారాయణ్ కైర్. ఫ్యామీ హిట్ ఫ్రెండ్స్ లాటివి బాగుంటాయిగాని పెనవపానకం త్రాగినట్లు ఉంటుంది. అది కన్నడదేశంలో జాతీయ పానకం. అదలాటంచి ఒక ముసలమ్మ ముసలికి సంగటిముద్ద ఇచ్చి మేకర్ని కాసుపరమ్మంటుంది. సైకలాజికల్‌గా అతను ఐస్సులవంక చూస్తాడు-ప్రతకర్థంలో ఏండి పప్పు బియ్యం ఇన్ని కావాలి.

షావుకారు అయిదురూపాయం నాలుగణాలు బాకీ ఉండటం వంన ఇవ్వడు. మళ్ళీ మరునాడు మేకలు కాయటానికి వెడతాడు ముసలాడు. కాని ఐస్సులు వంకర తిరుగుతాయి. పాపం ఒకరు వాన్ అగుతుంది. అది ఇంగ్లీషువాడికి- ధాన రాక్ మేకలు రెండూ తనవే అంటాడు ముసలాడు- ఇంగ్లీషువాడికి మేకలు కావాలా: అక్కడున్న గుర్రం శిల్పం తీసుకుపోతాడు. మేకలు వచ్చాయి. కాని అందమైన అశ్వశిల్పం ఏది ఏ పోర్స్‌టు గెట్- బదరీనాథ్ ప్రత్యేకత చెప్పరాని అందరి మంచి ప్రోగ్రాములు నిద్రా సమయంలోనూ- పనికిమాలిన వరివంగ రాలూ ఆలాటివి చక్కని సాయంత్రాల్లోనూ ఇవ్వటంటి.వి. వారి ప్రత్యేకత. ఆ మాటకొస్తే బొంబాయిలో దూరం నుంచి వచ్చిన ఉద్యోగులు అప్పుడే చూస్తారుట. మిగతాదేశం ఎప్పుడు చూస్తుందో వారికి పట్టదు.

పత్రికా- సాహస్ గులాబ్‌కి- ఒక మహాపురుషుడు నెహ్రూ ధారవ్ ఇతిహాసంలో ఆయన చిరస్తాయిగా ఉంటాడు- స్వతంత్రప్రాప్తికి ఆయనకు జీవితం గులాబీ లాటిది. అందుకే గులాబీ గుర్తు లంటే ఇష్టం. అందుకే తాగూర్ ఆయన్ని బురుగాచ్ ఆఫ్ ఇండియా అన్నాడు.అనంద భవన్ పూర్తిగా చూశాం. చిన్నప్పుడు నెహ్రూ- యవ్వనంలో నెహ్రూ- రోటమాలి నెహ్రూ- పైకిలు మీద నెహ్రూ- వివాహితుడు నెహ్రూ- మనవణ్ణి ఎత్తుకున్న నెహ్రూ- తాయ్యా లూగే నెహ్రూ- ఇంగ్లీషువారికి ఆకర్షితుడై బారిస్టరుఅయిన నెహ్రూ-గాంధీని కలిసిన నెహ్రూ-కృషీవలుడున్ని ప్రోత్సహించిన నెహ్రూ-పైల్లో నెహ్రూ.47 జాతీయజెండా ఎగిరింది దేశానికి స్వాతంత్రం వచ్చింది- జనాకర్షణ నెహ్రూకి శక్తి- అందుకే ప్రధాని అయినాడు.

భాగ్రానంగల్ నిర్మించాడు- శివుడూ, బుద్ధుడూ, క్రిస్టుడూ, రాముడూ! మొదలైన ప్రతిభ ఉన్నది ఆయనలో.

శాంతికోసం తనయ చేయనికృషి లేదు. పూర్వపశ్చిమాలని కలిపాడు పంచశీల సిద్ధాంతం నిర్మించాడు- ఇప్పుడు శాంతివనంలోనివిశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆకాశ్మీర్ బ్రాహ్మణ భారతీయ ప్రధానమంత్రి- ఆయన ఉన్నంతోట వసంతం సరళికి రెండుతడవలు రావాలి గులాబీలు పూవాలి, ప్రథమ భారతీయ ప్రధానమంత్రికి వందనాలు.

అప్నా ఉత్సవ్: పాడిందే పాటరా పళ్ళుతోమని దాసరీ అని బీహార్ పుణ్యభూమి- ఒరిస్సా దేవభూమి సికిమ్ పర్వతభూమి. త్రిపురా- అన్నీ కృషీవలి చెందాలంటే చైతన్య అరవింద గంగలు ఉన్నా చివరికి ఒకటే ఉంది అయినా పుణ్యభూమి. బాల అనందంగా ఉంది కళాకారులకి, పనికళాకారులకి కూడా.

కళాకారులు మేకప్ చేసుకోటం బాగుంది ఎంతబాగున్నా తీవి మొహం మొత్తినట్లు ఉంది.పుణ్యభూమిదీహార్‌లో ప్రత్యేక నాట్య గిళిగిరా తిరగటంమన ఆంధ్ర నాట్యం రాధా గోకుల్ మేహై... అంటూ వచ్చింది గాని ఓ రాధారెడ్డి రాజారెడ్డి. నటరాజ రామకృష్ణ- కనకదుర్గ ఎవరూ లేరు. వాళ్ళూ జానపదనృత్యాలు చేయగలరు సంపత్ కుమార్ జానపదనృత్యం కన్నా గొప్ప నృత్యం కాదు.

తీవైనా ఆంధ్రనృత్యాలు లేక పోవటం వంన మనం అందే నవతరం ప్రేమ కనిపిస్తున్నది. నవ్వదొక్కాం పొర్ల షెంటు మెంబర్లు కనిపం కోభా నాయుడు బృందానికి అయినా ఆహ్వానం పంపరాదా ?

శ్రీకాంత్‌లో రాజలక్ష్మి తల్లి చాలా స్వార్థపరురాలు. ఆమె కోసమే ప్యారీ బాయిగా మారుతుంది ఆమె. శ్రీకాంత్ ఇప్పుడే వస్తాడు-పక్కనున్న ముసలాడు విశ్వామిత్ర తపోభంగం చేసిన మేనకలో పోలుస్తాడు- ప్యారీబాయికి పురస్కారం ఇది అని అమూయరోలంటాడు శ్రీకాంత్.

"పక్కనార్థాను అంటుంది రాజలక్ష్మి"

"బహుకృపావతివి."

ప్యారీబాయనుంచి- రాజలక్ష్మిగామారి భోజనం తీసుకెడుతుంది. శ్రీకాంత్ తెలియనిది ఎవరికీ రతన్ పచ్చి శ్రీకాంత్ వెళ్ళి పోయాడని చెపుతాడు.

శ్రీకాంత్ ఇర్మా వెడుతున్నానని చెపుతాడు. తుచ్ఛమైన జీవితం అసహ్యం వేస్తున్నది ఇర్మా వెడతాను.

"నేనెక్కడికి పోను"

దానికి సమాధానం ఇవ్వకుండా వల్లకి ఎక్కుతాడు. ఓంటరిగా నిలుచుకుంది రాజలక్ష్మి-దూరంగా పాట.

యాత్ర- శ్యామ్‌బెనెగల్ : రైలునడుస్తున్నది. ప్రయాణీకులు ప్లాట్‌ఫారం దిండాడు కెమెరా సుపర్బ్. ఫాన్‌తిరక్కి అబ్బాయీ- స్నానంచేసిన అమ్మాయి దాదపడుతున్నాడు. ఫాన్ తిరిగింది.రైలు రేణిగుంట వచ్చింది. కివన్ నుంచి ఆహారం సప్లయి అవుతున్నది. టీనేజ్ బాబ్ కోతిపంక తమాషాగా చూస్తున్నాడు ఇంతలో దొంగ పడుగెత్తుతున్నాడు- రైలు బయలుదేరింది- దొంగ హీరో సక్కదొరికాడు.ఓంపురి హీరోలాగుంది దొంగ పరిస్థితివల్ల అవుతాడుఅంటాడు. రైలు సాగుతోంది. మీనాక్షీ ఆమె ప్రియుడూ మాట్లాడుకోక తప్పదు- అవే ప్రేమయాత్ర- విజయవాడ వచ్చింది- మీనాక్షీ ఎడ్రసు ఇచ్చి దిగి వెళ్ళిపోయింది- రైలు సాగుతోంది- ఎచ్చి ప్రియుడు రైలుయాత్రలో కలిసిన మీనాక్షికి ఉత్తరం వ్రాస్తున్నాడు. దొంగం ఆలోచనలూ సాగుతున్నాయి- సన్యాసి వేదాంతం చెపుతున్నాడు- జేబుబాబ్యం మామూలే- అదీ శ్యామ్‌బెనెగల్ దర్శకత్వం. యాత్ర అతను గొప్ప దర్శకుడు. నిత్యజీవితంలో సంఘటనలకి కళారూపాన్ని ఇవ్వగల ఉన్నతుడు శ్యామ్‌బెనెగల్.

నిడదవోలులో పారిశుధ్య కార్యక్రమం

నిడదవోలు, నవంబరు 27 : పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, మహిళలతో సహా సుమారు 200 మంది పారిశుధ్య కార్యక్రమం చేపట్టి ప్రధాన వీధులు శుభ్రంచేశారు. మురుగుకాల్వల శుభ్రంచేశారు. బ్లీచింగుపొడుపు చల్లారు.

పట్టణ తెలుగునాడు రిక్షా యూనియన్ అధ్యక్షులు శ్రీ బి. బంగారయ్య తమ పక్షంలో పాల్గొన్నారు. యీ కార్యక్రమానికి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీ బొబ్బా కృష్ణమూర్తి నాయకత్వంలో శ్రీ అల్లూరి సత్యనారాయణ, శ్రీ గూడపాటి వెంకట్రావు, డా॥ ప్రాపర్తి శేషగిరిరావు ప్రభృతులు పాల్గొన్నారు. (వి)

పలాసా కాశీబుగ్గ రోడ్డు బాగుచేయాలి

కాశీబుగ్గ, నవంబరు 27 : చేదవాడు. చెవుట చిందింపు; ప్రయాణ గడపాలనుకునే "సోపరిశానివాడే" రిక్షా కార్మికుడనీ. అటువంటి రిక్షాకార్మికుని కడుపున పుట్టిన విద్యావంతులు ప్రభుత్వోద్యోగం తప్పనిసరిగా ఇవ్వాలని స్థానిక రిక్షా పుల్లర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎండ మునయ్య ఇక్కడ జరిగిన సంఘ సమావేశంలో ప్రభుత్వాన్ని కోరాడు.

ప్రస్తుతం ఎస్టిఒలు చేస్తున్న సమ్మె గూర్చి ప్రసంగిస్తూ, ఎన్ని సడుపాయాలు ఎంత జీతాలు పొందుతున్నా ఉద్యోగులు "కోరికల" ఎప్పటికీ తీరడనీ, వారి కోర్కెలకి అంతుండదని ఆయన అన్నాడు.

స్థానికంగా తమ రిక్షా పుల్లర్లు, రిక్షా షెడ్డర్ నిర్మించాలనీ, పలాసా-కాశీబుగ్గ రోడ్ బాగుచేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. తాను కోరుతున్న ఈ కనీసకోర్కెలు తీర్చకపోతే ఆందోళన జరపగలమని ఆయన తెలిపాడు. (వి)

మార్కాపురంలో పారిశుద్ధ్య కార్యక్రమం

మార్కాపురం, నవంబరు 27 : వాసవీ కన్యకాపరమేశ్వరి కళాశాల యన్.యస్.యస్.విద్యార్థులు శ్రీ బి.వి. నరశింహారావు (ప్రోగ్రాం ఆఫీసరు) ఆధ్వర్యంలో గ్రామ పారిశుద్ధ్యకార్యంలో పాల్గొన్నారు. దాదాపు ప్రతిరోజు 50 మంది యన్.యస్.యస్.వారు పాల్గొంటున్నారు.

తెలుగుదేశం కార్యకర్తలు శ్రీ డి. వెంకటేశ్వరగౌడు, శ్రీ కె. శివరావు, శ్రీ జె. యస్. ప్రకాశరావు, శ్రీ శివప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో 50మంది పాల్గొన్నారు. మునిసిపల్ కమీషనరు శ్రీ యం. సుబ్బారావు సహకరిస్తున్నారు. (వి)

పోలీసులకి అధికార మత్తు

ఏలూరు, నవంబరు 27 : పశ్చిమ గోదావరిజిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ సుకేష్ బహుగుణ ఇక్కడి సర్కిల్ ఇన్స్పెక్టరు కార్యాలయం టూ టౌన్ పోలీస్‌స్టేషన్ నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

నాటిసభకు జిల్లా అదనపు పోలీస్ సూపరింటెండెంటు శ్రీ నర్సింహారెడ్డి అధ్యక్షత వహించారు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన సబ్‌జడ్జి శ్రీ శివరత్న ప్రసాద్ మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థ పట్లప్రజల్లోవిశ్వాసం సన్నగిల్లిందనిఅభిప్రాయాన్ని అధికారా లేసుకొని పోలీసులు దుస్తులో వుంటున్నారని. ప్రజల అవసరాలను పరిరక్షిస్తూ వాళ్ళపనిఅంతగా తుంచేందుకు పోలీసు సర్వోన్నత ప్రభుత్వ రీతుకొని న్యాయాన్ని పరిరక్షించవలసివుందని అయన కోరాడు.

శ్రీ నరసింహారెడ్డి తన ప్రసంగంలో పోలీసులు భవనాలు నిర్మించుకోలేక పోవడానికి ప్రజలు స్వచ్ఛందంగా పోలీసు స్టేషన్ నిర్మాణానికి స్థలం ఇవ్వడానికి ఇష్టపడకపోవటం లేదని, ప్రజలు ముందుకు వచ్చినట్లయితే వాటి నిర్మాణాన్ని చేపట్టగలమని సూచించారు.

మాజీ శాసనసభ్యులు శ్రీ నాచు వెంకట్రాయుడు వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ కె.సత్యనారాయణమూర్తి. డి. యస్.ఆర్.కళాశాల కార్యదర్శి శ్రీజి. యస్. రామభద్రరాజు ప్రసంగించారు.

సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఏ.దామోదరరావు మాట్లాడుతూ కోర్టు కార్యాలయ భవన నిర్మాణానికి చాలా అడ్డంకులు వచ్చినప్పటికి వాటిని న్యాయ వ్యవస్థద్వారా పరిష్కరించుకొని తొమ్మిది మహాసౌధాలు వ్యయపరిధిలో, రూ 2.25.00 వ్యయంతో నిర్మించామని చెబుతూ, స్వచ్ఛందంగా సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపాడు. (వి)

సిమెంటు తరలించేవారి పట్టివేత

నెల్లూరు, నవంబరు 27 : గూడూరు పంచాయితీ సమితిలోని కొమ్మనేటూరు గ్రామంలో గృహనిర్మాణం కోసం ఉంచిన 20సిమెంటు బస్తాలు అపహరించడానికి ప్రయత్నం జరిగింది. ఇది ప్రభుత్వానికి చెందినవి.

కొమ్మనేటూరులో ఒకయింట మండల రెవెన్యూ అధికారి కొన్ని సిమెంటు బస్తాలను గృహాల నిర్మాణానికి ఉంచాడు.

నక్కాకోటయ్య, వి.సుబ్బారావయ్య, మరి ముగ్గురు అనిమెంటు బస్తాలనుంచి 20బస్తాలు రవాణా చేస్తుండగా నైదా పురం పోలీసు సబ్‌ఇన్స్పెక్టరు పట్టుకున్నాడు. సిమెంటును స్వాధీనం చేసుకొన్నారు. ఇద్దరిని అరెస్టుచేశాడు.ముగ్గురు పరారీలో ఉన్నారు. దర్యాప్తు సాగుతున్నది. (వి)

అమలాపురంలో పారిశుధ్యకార్యక్రమం

అమలాపురం, నవంబరు 27 : పట్టణంలో యువజన కాంగ్రెసు అధ్యక్షులు, కార్యకర్తలు,పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బిరంగు సత్తిరాజు, ఉపాధ్యక్షులు శ్రీ నారపాటి అప్పాజీ, పట్టణ అధ్యక్షులు శ్రీ జి. విజయరామారావు, మరి 50 మంది కార్యకర్తలు పాల్గొని వీధులలోని చెత్తాచెదారాన్ని, డ్రెయినేజి దాగులు, చేశారు. (వి)

అమలాపురం శ్రీ బాలా త్రిపుర సుందరి ఆలయం

మద్రాసు, నవంబరు 27 : తూర్పు గోదావరి జిల్లా అమలాపురంలో శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి ఆలయనిర్మాణ ప్రతిపాదనను శృంగేరి శారదా పీఠాధిపతులు శ్రీ అభినవ విద్యాతీర్థ మహాస్వామివారు, శ్రీ భారతీతీర్థ మహాస్వామివారు ఆశీర్వదించారు. ఈ ఆలయంలో శ్రీ మహాగణపతి, శ్రీ దక్షిణామూర్తి, శ్రీ ఆదిశంకరుడు విగ్రహాలుకూడా ఉంటాయి.

ఈ ఆలయ నిర్మాణానికి 1983 ఏప్రిల్ 24న శంఖుస్థాపన జరిగింది. ఆలయ నిర్మాణం చేబూనారు, ప్రతిష్ఠకు తయారయింది.

శ్రీ బాలా త్రిపుర సుందరీ అమ్మవారి గర్భాలయం ప్రవేశం వద్దనే శ్రీ మహాగణపతి విగ్రహం ఉంటుంది. శ్రీ బాలా త్రిపురసుందరి అమ్మవారు తూర్పు ముఖంగా ఉంటుంది. అంయానికి దక్షిణాన ప్రదక్షిణమూర్తి విగ్రహం ప్రతిష్ఠ చేస్తారు, దక్షిణం మొగంగా ఉంటుంది, ఉత్తరాన ఆదిశంకరుడు విగ్రహప్రతిష్ఠ.

ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ పంపు విశేషం డిసెంబరు 18న ఉదయం 11.38గం.లకు జరుగుతాయని ఆలయ ధర్మకర్త శ్రీ కరా దక్షిణామూర్తి తెలియజేస్తున్నారు.

ఉదారులయిన దాతలు ఈ కార్యక్రమానికి తమ విరాళాలను ఆలయ ధర్మకర్త శ్రీ పచ్చిగోళ్ళ నాగరాజు అమలాపురంలో గాని లేదా శ్రీ బాలా త్రిపుర సుందరీదేవి ఆలయ ట్రస్టు, 34 కృష్ణస్వామి అవెన్యు, సైదాపేట్ మద్రాసు- 4 అడ్రసుకు గాని పంపవలసిందిగా ధర్మకర్తలు కోరుతున్నారు.



ఆరువేల రూపాయల వ్యయంతో నిర్మించిన గృహాలు

కడపజిల్లాలో గృహనిర్మాణపథకం ప్రగతి

ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలన్నదే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల లక్ష్యమే అయినా వనరులు పరిమితి మేరకు ఇది సాధ్యపడటం లేదు. అయినప్పటికి ప్రజల ఆర్థికాభ్యున్నతిలో భాగంగా గృహ నిర్మాణ పథకాన్ని 1951 లో ప్రారంభించారు. మొదటి పంచవర్ష ప్రణాళికలో అనేక గృహాల నిర్మాణాన్ని వివిధ పథకాల క్రింద చేపట్టారు.

అంతర్జాతీయ అంచనాల ప్రకారం భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వార్షిక నిర్మాణం ప్రతి పెయ్యి జనాభకు 8-10 వెట్టిల్లింగుం గృహ నిర్మాణాన్ని చేపట్టవలసి వుంటుంది. అందుకే మన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వివిధ గృహ నిర్మాణాల ద్వారాను, ఇల్లులేని వారికి నివేశన స్థలాల పంపిణీద్వారాను ఈ సమస్యను తీర్చడానికి ఎంతో కృషి చేస్తున్నాయి. వీటి అమలులో కడప జిల్లా చరిత్ర లోను మరియు దేశంలోనూ చరిత్ర నెలకొల్పిన సందర్భాలున్నాయి.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వివిధ గృహ నిర్మాణాల కార్యక్రమం క్రింద చేపట్టిన గృహాలు 16300. 1979_80 నుండి 1984_85 వరకు పూర్తి చేసిన గృహాల సంఖ్య 14 చేలు, గుడిసెల సంఖ్య 33 చేలు.

కడప జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం గ్రామీణ శాశ్వత గృహాల కార్యక్రమం క్రింద 3997 గృహాలు మరియు పట్టణ శాశ్వత గృహాల నిర్మాణ పథకం క్రింద 612 గృహాలను నిర్మించాలనే కాంక్ష జిల్లా పాలనలుంది. గ్రామీణ శాశ్వత గృహం వ్యయం 6000/, ఇందులో రు. 2750 సబ్సిడి, రు. 3000/-లు రుణం మరియు రు. 250/-లు ప్రయోజన దాయని వాటా. పట్టణ గృహ నిర్మాణ వ్యయం 9000/- ఇందులో రు.వెయ్యి సబ్సిడి, రు. 7700/-లు రుణం, రు. 300/- ప్రయోజన దాయని వాటా.

వెట్టి చాకిరి నుండి విముక్తి పొందిన వారికి మరియు అగ్ని బాధితం పునర్వాస కార్యక్రమం క్రింద రు. 6 చేలు వ్యయం చేసి 717 గృహాలు నిర్మాణాన్ని చేపట్టారు.

1979_80 నుండి 1982_83 ఆర్థిక సంవత్సరం వరకు వివిధ గృహ నిర్మాణాలకార్యక్రమాల క్రింద 4100 గృహాలను చేపట్టి వాటిని సకాలంలో పూర్తి చేసిన ఘనత రాష్ట్రంలో కడప జిల్లాకే దక్కింది.

నివేశన స్థలాలపై 1956-57 నుండి మార్చి 84 వరకు రు. 1.44 కోట్లు ప్రభుత్వం విడుదల చేయగా అందులో రు. 1.35 కోట్ల వ్యయంతో 2653.65 ఎకరాల భూమిని సేకరించి దాన్ని 37529 మందికిని 2568.98 ఎకరాల ప్రభుత్వ భూమిని 83914 మందికిని నివేశన స్థలాంపట్టాలు అందించడం జరిగింది. 1975 సంవత్సరం19వ శేడీల బంపీల వర్గాలకు ఒకేరోజు దాదాపు నాల్గు వేల నివేశన స్థలాలకు పట్టాలు ప్రదానంచేసి కడపజిల్లా దేశమంతటిలో క్రొత్త ప్రమాణాన్ని సృష్టించింది.

ప్రభుత్వం చేపట్టిన ఏ పథకమయినా విజయవంతం కావాలంటే ప్రజల,ప్రజాప్రతినిధుల, స్వచ్ఛంద సంస్థల సహకారం, జిల్లా యంత్రాంగం కార్యదక్షత ఎంతో ముఖ్యం. అలాగే ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ అందాలంటే పరిమిత పుటుంబం.పెరుగుతున్న జనాభను అరికట్ట వలసిన గడుతర బాధ్యత ప్రతిపౌరుడు తన భుజస్కంధాలపై మోయడం ఎంతో అవసరం.

_లాల్ మహమ్మద్ యాకూబ్

పరాధీనమైన మనస్సు

ఏది తిన్నా హరించుటనే శక్తి కొందరికి సహజ సిద్ధం. కానీ ఈనాడు ఇలాంటి వారు అరుదుగా కనిపిస్తారు. ఏది తిన్నా అరగదని,దాదాపదే వారే ఎక్కువగా కనిపిస్తారు.మార్కెట్లో "అరుగుదులై"అమ్మే మందులకు అంతులేదు.

పూర్వం అడవుల్లో నివసించే మునులు యోగులు కందమూలాలుండును, అసలు అలమటు తిని ప్రతిరోజు వారని గ్రంథాల్లో వ్రాసివుంటుంది. ఇది సాధ్యమేనా అని మన బొంట్లకు అనిపించడంలో అంత అశ్చర్యంలేదు. అన్నిజాగ్రత్తగా వండుకొని, బాగా నమిలి తింటున్నా "అరిగి చావని;మనకు, అసత్వాహారాన్ని తలచుకుంటేనే భయం వేస్తుంది. వచ్చిహరలు తిని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోండి అని ఎందరు సలహా చెప్పినా వాటిలోకిపోనే పోము. ఇకమనలాంటివారికి అసలు,అలవులు అందులో ఎందుకూకులు, తిని త్రిరకడం గురించి చెప్పి ఏమి ప్రయోజనం? అలాంటి వారి జీర్ణప్రక్రియ ఎలావుంటుందో మనం ఊహించగలిగి లేము.

కానీ మనశక్తి సామర్థ్యాలే మనిషికి కొలమానమని భావించడం కూడా అవివేకమేనని పించుకుంటుంది. మన మధ్య తిరుగాడే వారిలోనే కొందరువ్యక్తులు ఏవేవో సాధనలుచేసి గాజు ముక్కల్నీ, రేజర్ బ్లేడ్లను నమిలి మింగేస్తారు. మరేవో అసాధ్యమైనవి కూడా తిని చూపిస్తారు. అంటేపీట తమ ఇచ్ఛాశక్తిలో అసాధారణమైన దేదోఉందేమంటో సాధించారన్న మాట. కానీ ఇలాంటి ప్రదర్శనల ద్వారా పేద ధనమూ, సుస్తీనూ, కీర్తీ, మొదలైన వనిపిస్తుంటాయి.

అసలు చైతన్యమే మారి పోయినవారి సంగతేమో, తమ స్వంతానికంటూ వారికి దబ్బుకర్చులేదు; మనపుంగుర్తింపు అక్షరాలేనందువల్లనే,ఏకొంపల్లోనో అడవుల్లోనో నివసిస్తుంటారు. అహం నిర్మూలమైపోయిన ఈ మహా యోగులు కీర్తిని కోరే ప్రశ్నే ఉదయించదు. ఇలా చైతన్యంలోనే మార్పు సిద్ధించిన వారికి అసలు తామేమితింటున్నారో ఏమి తినడం లేదో గుర్తుకూడా లేకుండా పోవచ్చు.

నైనితాల్‌లోని మహాయోగి నీమ్‌కరోలీ బాబాని గురించి; హిమాలయా ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకులైన స్వామి రామా ఇలా అంటాడు. "బాబా ఏదిపడితే అదే తినేవాడు. ఒక రోజున ఒక ఔషధ వ్యాపారి తాలిశాల్ నుండి మాలిశాల్ అనే ఊరికి వెళ్తు, చేతిలో ఏదో పొట్లాముతో నహా బాబాని దర్శించుకోటానికి వచ్చాడు. నేను బాబా ప్రక్కనే కూచొనున్నాను.

బాబా వ్యాపారితో "నాకు ఆకలిగా వుంది, ఆ పొట్లాములో ఏ ముంది, ఇట్లా ఇచ్చిపంపండి"అని అడిగాడు,

"మహాప్రభో, ఇది పాషాణ చూర్ణం, కాస్త ఆగండి. రసబాసుకేమైనా తెస్తాను" అంటూ బయటికి నడిచాడాభక్తుడు.

కానీ బాబా ఆ పొట్లాములో నుండి ఒక గుప్పెటు పొడి రీసుకొని తినేశాడు, కాగిన మందిసీసా లడిగి తాగేశాడు. తిరిగొచ్చిన ఆ ఔషధ వ్యాపారి జరిగిన విషయం తెలుసుకొని విగ్రాంతి చెందాడు; దుఃఖిపడబోయాడు; బాబా మరణం తథ్యమని రిర్మానించుకున్నాడు, కానీ బాబా మన్నాడు మామూలుగానేవుంగుతున్నాడు.

అసలు చైతన్యమే మారి పోయినవారి సంగతేమో, తమ స్వంతానికంటూ వారికి దబ్బుకర్చులేదు; మనపుంగుర్తింపు అక్షరాలేనందువల్లనే,ఏకొంపల్లోనో అడవుల్లోనో నివసిస్తుంటారు. అహం నిర్మూలమైపోయిన ఈ మహా యోగులు కీర్తిని కోరే ప్రశ్నే ఉదయించదు. ఇలా చైతన్యంలోనే మార్పు సిద్ధించిన వారికి అసలు తామేమితింటున్నారో ఏమి తినడం లేదో గుర్తుకూడా లేకుండా పోవచ్చు.

నైనితాల్‌లోని మహాయోగి నీమ్‌కరోలీ బాబాని గురించి; హిమాలయా ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకులైన స్వామి రామా ఇలా అంటాడు. "బాబా ఏదిపడితే అదే తినేశాడు. ఒక రోజున ఒక ఔషధ వ్యాపారి తాలిశాల్ నుండి మాలిశాల్ అనే ఊరికి వెళ్తు, చేతిలో ఏదో పొట్లాముతో నహా బాబాని దర్శించుకోటానికి వచ్చాడు. నేను బాబా ప్రక్కనే కూచొనున్నాను.

బాబా వ్యాపారితో "నాకు ఆకలిగా వుంది, ఆ పొట్లాములో ఏ ముంది, ఇట్లా ఇచ్చిపంపండి"అని అడిగాడు,

"మహాప్రభో, ఇది పాషాణ చూర్ణం, కాస్త ఆగండి. రసబాసుకేమైనా తెస్తాను" అంటూ బయటికి నడిచాడాభక్తుడు.

కానీ బాబా ఆ పొట్లాములో నుండి ఒక గుప్పెటు పొడి రీసుకొని తినేశాడు, కాగిన మందిసీసా లడిగి తాగేశాడు. తిరిగొచ్చిన ఆ ఔషధ వ్యాపారి జరిగిన విషయం తెలుసుకొని విగ్రాంతి చెందాడు; దుఃఖిపడబోయాడు; బాబా మరణం తథ్యమని రిర్

వ్యవసాయాన్ని పరిశ్రమగా పరిగణించలేం

న్యూఢిల్లీ, నవంబరు 27 :
వ్యవసాయాన్ని పరిశ్రమగా పరిగణించాలనీ, దరల విషయంగో వ్యవసాయోత్పత్తులకూ, పారిశ్రామికోత్పత్తులకూ మధ్యవ్యత్యాసం ఉండాలని రాజ్యసభ సభ్యులు దాదాపు ముక్తకంఠంతో చేసిన డిమాండ్‌ను వ్యవసాయ శాఖమంత్రి శ్రీ జి.ఎస్. భిల్లాన్ తిరస్కరించారు. దీనితో సి. పి. భ సభ్యులు వాకౌట్ చేశారు.

రైతులకు గిట్టుబాటు దరలు చెల్లించే విషయంపై మంగళవారం రాజ్యసభలో మూడుగంటలపాటు జరిగిన చర్చకు మంత్రి బుధవారం సమాధానమిస్తూ వ్యవసాయ పారిశ్రామికోత్పత్తుల తోకు దరల వ్యత్యాసం సభ్యులు పెర్కొన్నట్లు 10 శాతం కాదనీ కేవలం 0.3 శాతం మాత్రమేనని చెప్పారు.

త్వరంగా అగ్రహారేశాలు దన బడుతూ, ఆందోళన చెందిన సభ్యులకు మంత్రి సర్దిచెబుతూ, చెడిపోవడానికి అవకాశమున్న వ్యవసాయోత్పత్తులకు, పరిశ్రమలో సమానంగా పరిగణించలేమనీ, అయితే వ్యవసాయోత్పత్తులకు చెల్లించే మద్దతు దర పారిశ్రామికోత్పత్తులకు చెల్లించే దర కంటే అంత మరీ తక్కువేమీకాదని వివరించారు.

మంత్రి పేర్కొంటున్న అంకెలకు సభ్యులు అడుగడుగునా అడ్డు తగిలారు. శ్రీయుతులు శరత్‌ప్రసాద్ (సి.పి.ఐ.), ఎ.జి. కులకర్ణి (కాంగ్రెస్ ఎస్), వీరేంద్రవర్మ, (లోక్‌దళ్), ఎ. బి. వాజ్‌పేయి (బి.జె.పి.)ల అభ్యంతరాలను మంత్రి ప్రస్తావిస్తూ, పూర్తి కానీ లేదా అసమగ్రమైన సర్వేల ఆధారంగా సభ్యులు అందజేసే గణాంక వివరాలను తానంగీకరించలేనని శ్రీ భిల్లాన్ స్పష్టంచేశారు.

సిపిఐ సభ్యుడు శ్రీ గురుదాస్ ఎస్తాజోక్యంచేసుకుంటూ, పశ్చిమబెంగాల్‌లో ఆ శలు అడుగంటిన తైతు ధి 'వచ్చిందే దక్కుడు' అని బెంబేలుపడి తక్కువ దరలకు తమ కష్టార్జితాన్ని అమ్ముకున్నారని విర్యాదు చేయగా, అటువంటి సహకారం ఏదీ తమకు అందలేదని మంత్రి చెప్పారు.

దబరీ, కానెక్టికట్, నవంబరు 27 :
భోపాల్ విషవాయు దుర్ఘటనలో 300 కోట్ల డాలర్ల నష్టపరిహారాన్ని చెల్లించాలని కోరుతూ భారత ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని యూనియన్ కార్బయిడ్ కార్పొరేషన్ భారత న్యాయస్థానాల్లో సవాలు చేయనున్నది

